


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


దంచికొట్టిన సన్‌రైజర్స్




సంపుటి : 14 సంచిక : 144 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 24-05-2026 పేజీలు :12 వెల :03/-


## కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్ తొలగింపు

### కేంద్రంపై అభిజీత్ దీప్కే మండిపాటు..

యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఫేమస్ సోషల్ మీడియా పేజీ 'కాక్రోచ్ జనతా పార్టీ'కి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఎక్స్ అకౌంట్ నిలిపివేత, ఇన్‌స్టాగ్రామ్ హ్యాకింగ్ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు పార్టీ అధికారిక వెబ్‌సైట్ కూడా పనిచేయడం ఆగిపోయింది.






ఇన్‌స్టాగ్రామ్‌లో కోట్లాది మంది ఫాలోవర్లు రావడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటీవల పార్టీ ఎక్స్ అకౌంట్‌ను ఇండియాలో నిలిపివేయడం, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయిందని ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఈ పరిణామాలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు దీన్ని భావ ప్రకటన స్వేచ్ఛపై దాడిగా విమర్శిస్తుండగా, మరికొందరు ఇది కేవలం వైరల్ రాజకీయ వ్యంగ్య ప్రచారమేనని అభిప్రాయపడుతున్నారు.

ఈ ఘటనపై స్పందించిన పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు ప్రభుత్వం కాక్రోచ్‌లకు ఎందుకు భయపడుతోంది? ఇది నియంతృత్వ ధోరణి' అంటూ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. అలాగే 'కాక్రోచ్‌లు ఎప్పుడూ చావవు' అంటూ కొత్త ప్లాట్‌ఫామ్‌పై పని చేస్తున్నామని తెలిపారు. తమను అణచివేసే కుట్ర జరుగుతోందని అభిజిత్ దిప్కే ఆరోపణలు చేశారు. 'కాక్రోచ్ జనతా పార్టీ' ఒక సోషల్ మీడియా ఉద్యమంగా ప్రారంభమైంది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, పరీక్షల లీకులు, యువత సమస్యలపై సెటైరికల్ పోస్టులతో ఈ ఉద్యమం తక్కువ సమయంలోనే భారీ ఫాలోయింగ్ సంపాదించింది.




## ఉక్కిరిబిక్కిరి

జిల్లాలో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచే భానుడి ప్రతాపం మొదలైంది. తీవ్ర వడగాడ్పులు, ఉక్కపోతతో జనం అవస్థలు పడ్డారు. రాత్రి 8 గంటల వరకు వేడిగాలుల తీవ్రత కొనసాగింది.ఉదయం 11 గంటలకే జిల్లాలోని ప్రధాన పట్టణాలు, మండల కేంద్రా ల్లో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. నూజివీడు, పెదపాడు మండలాల్లో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉంగు టూరులో 43.4, దెందులూరు, చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, మండవల్లి, ముసు నూరు, ఆగిరిపల్లి, పెదవేగిల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఈ మేక ధర రూ.1.10 లక్షలు



అనంతపురం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు ఖరీదైన మేకపోతు వచ్చింది. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం పూలంపల్లికి చెందిన నారాయణస్వామి ఈ మేకను పెంచి పోషించారు. దీని ధర ఏకంగా రూ.1.10 లక్షలు చెప్పడంతో చాలామంది బేరమాడి వెనుదిరిగారు. రూ.80 వేలు ఇస్తామన్నా నారాయణస్వామి తగ్గలేదు. బక్రీద్ పండుగ ఈ నెల 28న ఉండటంతో ముస్లింలు మార్కెట్‌కు వచ్చి పొట్టేళ్లు, మేకపోతులను కొనుగోలు చేశారు. ఖరీదైన మేకను చూసేందుకు ఆసక్తికనబరిచారు. కానీ కొనలేకపోయారు.

## ఈ ఏడాదే 'నీవా'కు నీటిని తీసుకొస్తాం

ఇప్పటికే హెచ్‌ఎన్‌ఎవీసఎవీస ప్రాజెక్టు ద్వారా కుప్పం వరకు నీటిని తీసుకొచ్చాం. ఈ ఏడాది 'నీవా' వరకు నీటిని తీసుకొచ్చి పూతలపట్టు, చిత్తూరు ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యాదమరిలో శనివారం జరిగిన 'సంజీవని ప్రజావేదిక' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం మల్లన్న నుంచి తిరుమల వెంకన్న వరకు నీటిని తరలిస్తామన్నారు. 'శ్రీశైలం నుంచి కల్యాణి డ్యాంకు నీటిని తీసుకొచ్చి ఆలయాలను అనుసంధానం చేస్తాం. గాలేరు నగరిని కోడూరు వరకు తీసుకొస్తాం. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్‌ను 2028 జూన్‌కు.. మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్లను అదే సంవత్సరం డిసెంబరుకు పూర్తి చేస్తాం. ప్రాజెక్టుల పూర్తికి అధికార అధికార యంత్రాంగాన్ని పరిగెత్తిస్తున్నాం.



అన్నమయ్య జిల్లాలో ఎక్కడిక్కడ నీటిని సమర్థంగా ఉపయోగించి భూగర్భ జలాలు పెంచారు. తద్వారా 8.5 మీటర్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఈ ప్రయోగం చేశాక రాష్ట్రమంతా ఎండలు విపరీతంగా ఉన్నాయి. ఇక్కడ మాత్రం సుందరమైన వాతావరణం ఉంది. తక్కువ ఎండ ఉండేది చిత్తూరు జిల్లానే. భూమినే జలాశయంగా చేసుకుంటే నీటి ఎద్దడి ఉండదు' అని సీఎం చంద్రబాబు వివరించారు.


'ఇప్పటికే హెచ్‌ఎన్‌ఎవీసఎవీస ప్రాజెక్టు ద్వారా కుప్పం వరకు నీటిని తీసుకొచ్చాం. ఈ ఏడాది 'నీవా' వరకు నీటిని తీసుకొచ్చి పూతలపట్టు, చిత్తూరు ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యాదమరిలో శనివారం జరిగిన 'సంజీవని ప్రజావేదిక' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం మల్లన్న నుంచి తిరుమల వెంకన్న వరకు నీటిని తరలిస్తామన్నారు. 'శ్రీశైలం నుంచి కల్యాణి డ్యాంకు నీటిని తీసుకొచ్చి ఆలయాలను అనుసంధానం చేస్తాం. గాలేరు నగరిని కోడూరు వరకు తీసుకొస్తాం. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్‌ను 2028 జూన్‌కు.. మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్లను అదే సంవత్సరం డిసెంబరుకు పూర్తి చేస్తాం.ప్రాజెక్టుల పూర్తికి అధికార అధికార యంత్రాంగాన్ని పరిగెత్తిస్తున్నాం. అన్నమయ్య జిల్లాలో ఎక్కడిక్కడ నీటిని సమర్థంగా ఉపయోగించి భూగర్భ జలాలు పెంచారు. తద్వారా 8.5 మీటర్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఈ ప్రయోగం చేశాక రాష్ట్రమంతా ఎండలు విపరీతంగా ఉన్నాయి. ఇక్కడ మాత్రం సుందరమైన వాతావరణం ఉంది. తక్కువ ఎండ ఉండేది చిత్తూరు జిల్లానే. భూమినే జలాశయంగా చేసుకుంటే నీటి ఎద్దడి ఉండదు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

ఆ కిక్కే వేరు 'టీడీపీ.. నాకు ప్రాణసమానమైన కుటుంబ సభ్యులు. సీఎం అయ్యాక అధికార యంత్రాంగం నాకు రెండో టీమ్. అధికారులు బాగా పనిచేస్తే వాళ్లకు దండ వేస్తా. లేకుంటే నేను వాళ్లకు దగ్గరగా ఉండను.

## నేను పార్టీ పెట్టడం లేదు -రఘురామ



కాళ్ల, మే 23 తాను ఏ విధమైన రాజకీయ పార్టీ ప్రారంభించడం లేదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'నకిలీ ఎస్సీ అట్రాసిటీ కేసుల వల్ల నేను పడిన ఇబ్బందులు సామాన్యులు పడకూడదనే ఉద్దేశంతో సామాజిక దృక్పథంతో ఒకరిద్దరు లాయర్లతో 'తెలుగు వీర లేవరా' అనే సొసైటీని ప్రారంభించా. ఇది కేవలం న్యాయపరమైన ఇబ్బందులు పడే వారికి సలహాలు ఇవ్వడానికే.

## గ్రామీణ వైద్యంలో విప్లవం



గ్రామీణ ఆరోగ్య రంగంలో అత్యాధునిక సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. యాదమరిలోని సంజీవని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. పీహెచ్‌సీలో సంజీవని డిజిటల్ సేవలు, ఓపీ నమోదు, మందుల పంపిణీ దాకా పరిశీలించారు. పేషెంట్ కేర్ కోఆర్డినేటర్ (పీసీసీ) డెస్క్ వద్ద జరిగే నమోదు ప్రక్రియను పరిశీలించారు. డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్, విజిట్ రికార్డులు, జనరేషన్, పేషెంట్ మ్యాపింగ్ విధానాన్ని సిబ్బంది సీఎంకు వివరించారు.పీహెచ్‌సీలోని డ్యాష్ బోర్డులో ఉన్న రిజిస్ట్రేషన్లు, రోజువారి కన్సల్టేషన్లు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ట్రాకింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. స్టాఫ్ నర్స్ స్టేషన్‌ను సందర్శించి రోగుల బీపీ, ఎత్తు, బరువు, ఉష్ణోగ్రత, హార్ట్‌బీట్, పల్స్‌రేట్ వంటి వైటల్స్ డిజిటల్ పద్ధతిలో నమోదు చేయడాన్ని వీక్షించారు. సంజీవని ప్లాట్ ఫామ్‌లో ఏర్పాటు చేసిన ఏఐ అసిస్టెడ్ కన్సల్టేషన్ విధానాన్ని చంద్రబాబు తిలకించారు. నర్సులు రికార్డు చేసిన వైటల్స్‌ను తనిఖీ చేశారు. ఏఐ సపోర్టు, ఆటోమేటెడ్ డాక్యుమెంటేషన్‌ను అధికారులు లైవ్‌లో ప్రదర్శించారు. డాక్యుమెంటేషన్ భారం తగ్గి, రోగులపై ఎక్కువ శ్రద్ధ పెట్టేందుకు వీలవుతోందని సీఎంకు వైద్యులు వివరించారు. ఫార్మసీ విభాగంలో డిజిటల్ ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందుల పంపిణీ తీరును చంద్రబాబు పరిశీలించారు. వర్చువల్ రూం నుంచి సంజీవని ప్లాట్‌ఫామ్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రి, బెంగళూరులోని టాటా ఎండీ, నిపుణులైన వైద్యులతో ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## మరిన్ని చిక్కుల్లో రైల్వే కోడూరు ఎమ్మెల్యే



ఇప్పటికే ఓ మహిళా ఉద్యోగి ఫిర్యాదుతో వివాదంలో ఇరుక్కున్న రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తాజాగా మరిన్ని చిక్కుల్లో పడ్డారు. బెంగళూరు పబ్బుల్లో మహిళల గురించి, ముస్లిం మహిళల గురించే కాకుండా ఏకంగా సీఎం చంద్రబాబు గురించి సైతం అసభ్యంగా మాట్లాడిన వీడియోలు వెలుగు చూడడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు అలుముకున్నాయి. పార్టీ కార్యక్రమాలకు మాత్రమే దూరమైన ఆయన తాజా పరిణామాలతో క్యాబినెట్ హోదా కలిగిన అసెంబ్లీ విప్ పదవిని పోగొట్టుకోవాల్సి వచ్చింది.ఇదివరకే ఓ మహిళా ఉద్యోగి నుంచీ ఆరోపణలతో వివాదంలో చిక్కుకున్న ఎమ్మెల్యే తాజాగా అదే మహిళ విడుదల చేసిన ఇతర వీడియోలు ఆయన్ను మరిన్ని చిక్కుల్లో పడేశాయి. ఎమ్మెల్యే తనను లైంగికంగా వాడుకుని మోసం చేశారంటూ సోషల్ మీడియాలో వీడియోలు విడుదల చేయడంతో పాటు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. సీఎంకు, డిప్యూటీ సీఎంకు కూడా ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే శ్రీధర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

# శరవేగంగా సాగుతున్న శ్రీకృష్ణ గీతా మందిర పనులు



దొర్నిపాడు మే 23 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో గత 50 సంవత్సరాల క్రితం బలరామయ్య స్వామి ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకుహిందూ తత్వ బోధనలుబోధించేవాడు, ఆయన అకాల మరణంతో ఆశ్రమం మూతపడింది,ఆశ్రమ స్థానంలో గ్రామ,పెద్దలు ప్రజల సహకారంతో ఆయన జ్ఞాపకార్థం శ్రీకృష్ణ గీతా మందిరంఏర్పాటుకు నిర్మాణ పనులు చేపట్టారు, ఈ సందర్భంగా ఆశ్రమ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో మందిర నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని వారు తెలిపారు మందిరం పనులు పూర్తి అయిన తర్వాత ఇస్కాన్ సంస్థ వారిచే భజనలు, గీతా పారాయణం హిందూ ,సనాతన ధర్మ ప్రచారాల గురించి బోధనలు చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# కలెక్టర్ తోజొన్న పంట రైతుల మొర



దొర్నిపాడు -మే 23 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలో జొన్న పంట సాగు చేసి మంచి దిగుబడులు సాధించిన రైతులు జొన్నల కొనుగోలు విషయమై శనివారం ఆర్లగడ్డలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యే భూమా అఖిలతో ప్రభుత్వం మార్కెట్ ద్వారా కొనుగోలు చేసే జొన్నల విషయం గురించి వారితో మొరపెట్టుకున్నారు, డి సి చైర్మన్ మాజీ సింగల్ విండోఅధ్యక్షుడు బొబ్బూరి వెంకటస్వామి తదితర రైతులు మాట్లాడుతూ రైతులు పండించిన జొన్న పంటను ప్రభుత్వంమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుంది అని ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు, అయితే ప్రభుత్వం 4 వేల టన్నుల కొనుగోలుకు అనుమతులు ఇచ్చి ఇప్పుడు కేవలం 2350 టన్నుల జొన్నలు కొనుగోలు చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం కొనుగోలు చేయకుంటే రైతులు అన్ని విధాల నష్టపోతారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మా ఆవేదనను వెలబుచ్చుకున్నామన్నారు, పండించిన ప్రతి జొన్నగింజను కొనుగోలు చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ మాతో అన్నారని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో తాళ్లూరి రమేష్ నాయుడు, సాయి వెంకటేశ్వర్లు,రాంబాబు, హనుమంతు తదిత రైతులు పాల్గొన్నారు.

# పత్రిక ప్రకటన

## డాక్యూమెంట్స్ పోయినావి

నందికొట్కూరు పట్టణం మారుతీనగర్ కు చెందిన బోయ హరీష్ తండ్రి బోయ రాయుడు కి చెందిన ఇంటి నెంబర్ 15-745 పట్టా కు సంబందించిన లింక్ డాక్యూమెంట్ ఐచీః:10681/2024 (బోయ రామ నాయుడు తండ్రి మద్దిలేటి పత్రాలు 15 రోజుల క్రితం పట్టణంలో మీ సేవా సెంటర్ కు పని నిమిత్తం వెళ్లగా అక్కడ కవర్ లోమరిచిపోయారు. కవర్ నందు వున్నా ఇంటికి సంబందించిన పట్టా లింక్ డాక్యూమెంట్ పత్రాలు ఐ చీః:10681/2024 పోయినాయి. కావున పైన కనపర్చిన వ్యక్తి ఇంటి పట్టా లింక్ డాక్యూమెంట్ పత్రాలు ఎవ్వరికైనా దొరికితే

-ఈ క్రింది నెంబర్ కు సంప్రదించండి. బోయ హరీష్ సెల్ :6281567174. మారుతీ నగర్, నందికొట్కూరు మున్సిపాలిటీ. నంద్యాల జిల్లా.

# ఆటోనగర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై సీఎం దృష్టికి తీసుకువెళ్లిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

పల్లె వెలుగు అమరావతి.



రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నంద్యాల ఆటోనగర్‌లో జరిగిన భూకేటాయింపులు, అవినీతి ఆరోపణలు మరియు అక్రమాలపై ముఖ్యమంత్రికి వివరించారు. ఆటోనగర్ స్థలాల కేటాయింపులో జరిగిన అవకతవకల వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోయారని, ప్రభుత్వ భూములు కొందరి స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నాయని భూమా బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రజల హక్కులను కాపాడటం, పారదర్శక పాలన అందించడం కోసం తాను నిరంతరం పోరాడుతానని భూమా బ్రహ్మానంద రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి






**కార్యాలయ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**పచ్చదనం పెంపొందించాలని, పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశం**

**ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో పరిశుభ్రత, పార్కింగ్ నిర్వహణ, గ్రీనరీ అభివృద్ధి, బ్యూటిఫికేషన్, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, భవనాల నిర్వహణ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పరిపాలనకు ప్రతిబింబం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ ప్రభుత్వ పరిపాలనకు ప్రతిబింబంగా ఉండే ప్రధాన కేంద్రం కాబట్టి, కార్యాలయ ప్రాంగణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో సుందరీకరణ చర్యలు చేపట్టి, అన్ని విభాగాల్లో యూనిఫామ్ విధానంలో గ్రీనరీ పెంపొందించాలని సూచించారు. మొక్కల పెంపకం, పచ్చదనం సంరక్షణ, పూల మొక్కల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విభాగం పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. పార్కింగ్ క్రమబద్ధీకరణ.. ప్రజా సౌకర్యాల పెంపు. కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించి, అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనధికార పార్కింగ్‌ను నియంత్రిస్తూ రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో బెంచీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించాలని తెలిపారు. మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి. భవనాల వద్ద ఉన్న చిన్నచిన్న మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, పాడైన ప్రాంతాలను సరిచేసి కార్యాలయ వాతావరణాన్ని మెరుగుపరచాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఉద్యోగస్తులు పనిచేయడానికి కూడా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై మంచి అభిప్రాయం కలిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఆర్ అండ్ బి సూపర్డెంట్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాణ్యంలో ఘనంగా 'మెగా జాబ్ మేళా' -ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం**

**ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉపాధి వేదిక**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం నిర్వహించిన "మెగా జాబ్ మేళా" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేళాను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. సాంకేతిక, నైపుణ్య శిక్షణ ద్వారా యువతను పారిశ్రామిక రంగానికి అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కృషి చేస్తోందని అభినందించారు. ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారు. నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు హాజరై తమ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ధారణకు పారదర్శక చర్యలు

## -డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా





**డేటాలో 99 శాతం సర్వే మాత్రమే కాదు.. 99 శాతం ఖచ్చితత్వం కూడా ఉండాలి**

**కర్నూలు కలెక్టరేట్‌లో కుల సంఘాలు, ప్రజల నుంచి వినతుల స్వీకరణ**

**జిల్లాలో 50 నుండి 60 శాతం వరకు బీసీ జనాభా: కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, మే 23 పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాజ్యాంగ నిబంధనలు, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని శాస్త్రీయంగా నిర్ణయించేందుకు అవసరమైన అంచనాలను రూపొందించడంలో డెడికేటెడ్ కమిషన్ నిమగ్నమై ఉందని కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్) తెలిపారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల నుండి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. సర్వే డేటాలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యం. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న జనాభా గణాంకాలు, గత ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం, ప్రస్తుత సామాజిక, వెనుకబాటుతన పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. "గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు వంటి ప్రతి ఎన్నికల యూనిట్‌లో బీసీల రిజర్వేషన్లపై కమిషన్ సిఫారసులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కుల గణనతో పాటు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆధారంగా వివరాలను పరిశీలిస్తున్నాం. ఈ డేటాలో కేవలం 99 శాతం సర్వే పూర్తి కావడం ముఖ్యం కాదు, అందులో 99 శాతం ఖచ్చితత్వం కూడా ఉండాలి" అని ఆయన అధికారులను ఆదేశించారు. 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ల విడుదలకు స్థానిక సంస్థల ఎన్నికలు సమయానికి నిర్వహించడం రాష్ట్రానికి అత్యంత కీలకమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కమిషన్ నివేదిక సమర్పించిన తర్వాతే ఎన్నికల ప్రక్రియ ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం వివరాలను సమగ్రంగా అందిస్తోందని అభినందించారు. బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై నివేదిక ఇవ్వాలి. అధికారులు కేవలం గణాంకాలే కాకుండా బీసీల విద్యా స్థాయి, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, వివిధ ప్రభుత్వ పథకాల కవరేజీపై ఒక గుణాత్మక నివేదిక (క్వాలిటేటివ్ రిపోర్ట్) అందించాలని చైర్మన్ సూచించారు. ముఖ్యంగా జిల్లాలో విద్యాపరమైన సమస్యలు, బడి మానివేత (డ్రాపౌట్స్) వంటి




అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో 657 మంది బీసీ ప్రజాప్రతినిధులు: కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా గారి సుదీర్ఘ ఐఏఎస్ అనుభవాన్ని, గతంలో ఆయన మున్సిపల్, హౌసింగ్, ఇరిగేషన్ శాఖల్లో మరియు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో పోషించిన విశేష పాత్రను కొనియాడారు. అనంతరం కర్నూలు జిల్లా పరిపాలనా నిర్మాణం, బీసీ వర్గాల ప్రాతినిధ్యాన్ని కమిషన్‌కు వివరించారు. జిల్లా జనాభా వివరాలు: జిల్లాలో 27 మండలాలు, 484 గ్రామపంచాయతీలు, 4 అర్బన్ లోకల్ బాడీలు ఉన్నాయి. జిల్లా జనసాంద్రత 296 కాగా, లింగ నిష్పత్తి 990 గా ఉంది. అక్షరాస్యత: జిల్లా సాధారణ అక్షరాస్యత 59.89 శాతం కాగా, బీసీల అక్షరాస్యత మెరుగ్గా 64.98 శాతంగా నమోదైంది. బీసీ జనాభా & ప్రాతినిధ్యం: జిల్లాలో బీసీ వర్గాల జనాభా సుమారు 50 నుండి 60 శాతం వరకు ఉందని, ముఖ్యంగా వాల్మీకి బోయ, ముస్లిం షేక్, కురుబ, యాదవ, దూదేకుల, గౌడ, రజక, వడ్డే తదితర కులాలు అధికంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఒక ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, మేయర్, చైర్‌పర్సన్లు సహా మొత్తం 657 మంది బీసీ ప్రజాప్రతినిధులు ఉన్నారని కలెక్టర్ నివేదించారు. ఈ సమావేశంలో డెడికేటెడ్ కమిషన్ సెక్రెటరీ రాజు, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జెడ్పీ సీఈఓ రమణ రెడ్డి, సీపీఓ భారతి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు, చట్టసభల్లో విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

**డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం సమర్పించిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ**

**ఆరవ అతిపెద్ద బీసీ కులానికి న్యాయం చేయాలని డిమాండ్**

**కుల దూషణలను నిషేధించేలా చట్ట సవరణ చేయాలి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్ర జనాభాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆరవ అతిపెద్ద బీసీ వృత్తి కులంగా ఉన్న విశ్వబ్రాహ్మణులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, చట్టసభల్లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు పర్యటనకు వచ్చిన ఏపీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్) గారిని ఆమె కలిసి, విశ్వబ్రాహ్మణుల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనాన్ని వివరిస్తూ ఒక సమగ్ర వినతి పత్రాన్ని సవినయంగా సమర్పించారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదు వృత్తుల సమాహారమైన విశ్వబ్రాహ్మణులు (కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులు) బీసీ-బి (21) జాబితాలో ఉన్నారని తెలిపారు. తాను పదవి స్వీకరించిన నాటి నుండి వివిధ జిల్లాల్లో పర్యటించి వారి స్థితిగతులను పరిశీలించానని, నేటికీ చట్టసభల్లో తమ కులానికి సరైన ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రంలోని ప్రధాన డిమాండ్లు: రాజకీయ ప్రాతినిధ్యం: విశ్వబ్రాహ్మణుల ఎదుగుదలకు రాజకీయ ప్రాధాన్యత ఎంతో అవసరమని, ఇందులో భాగంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో పాటు చట్టసభల్లో 2, 1, 1 సీట్లను కేటాయించి, రాజ్యాంగబద్ధమైన హక్కు



కల్పించాలని కోరారు. కుల దూషణల నిషేధం - చట్ట సవరణ: విశ్వబ్రాహ్మణులను కులం పేరుతో దూషించే పదాల (చారి, పప్పుచారు, కంసాలి వాడు, హంసలోడు, హౌసల) వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. అలా దూషించిన వారిని బీసీ క్రిమిలేయర్ చట్ట ప్రకారం శిక్షార్హులుగా చేసేలా తగిన చట్ట సవరణలు తీసుకువచ్చి, తమ ఆత్మగౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దేవస్థానాల పాలకమండళ్లలో ప్రాధాన్యత: మానవ దైనందిన జీవితంలో విశ్వబ్రాహ్మణుల పంచ వృత్తుల సేవలు ఎంతో కీలకమైనవని గుర్తు చేశారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ప్రధాన దేవస్థానాల పాలకమండళ్లలో గానీ, ప్రభుత్వ సంస్థలలో గానీ తమకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని, తక్కువ జనాభా ఉన్న కులాలకు ఇస్తున్న ప్రాముఖ్యత కూడా తమకు ఇవ్వడం లేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. డెడికేటెడ్ కమిషన్ తన నివేదికలో విశ్వబ్రాహ్మణుల వాస్తవ పరిస్థితులను గుర్తించి, తమ కాలపరిమితిలోనే ఒక ఉన్నతమైన నిర్ణయంతో ఈ యావత్ జాతికి న్యాయం చేయాలని కమ్మరి పార్వతమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రామచంద్రా పురం గ్రామంలో గంగ జాతర







**దొర్నిపాడు -మే 23 పల్లె వెలుగు న్యూస్**

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు గంగ జాతరను చేస్తున్నట్లు గ్రామ పెద్దలు ప్రజలు తెలిపారు ,ఈ సందర్భంగవారు మాట్లాడుతూ శనివారము సిద్ధిబుక్తి యాగపూజ, పుట్టబంగారం తెచ్చు ఉత్సవము ,పొంగు పాలయాగము శమీ వృక్ష యాగము, బుల్లెవుల పొట్లాట వేడుకలు, రాత్రి అన్నదానము, గంగా కాటమరాజు కథలు ఉన్నట్లు వారు తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు ఆదివార కార్యక్రమాలను తిలకించేందుకు రావాలని కోరుకోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు -మే 23 :**



బండి ఆత్మకూరు లోని స్థానిక ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. విజిలెన్స్ ఎస్ఐ వెంకట ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, మంగళవారం దుకాణాలలోని స్టాక్ రిజిస్టరు బిల్ బుక్ లను రసీదులను దుకాణంలోని నిలువలను పరిశీలించారు. యూరియా నిల్వలను రోజువారి అమ్మకాలను వారు పరిశీలించారు. దుకాణాలలో సరియైన ధృవపత్రాలు సమర్పించినందున రెండు లక్షల విలువగల 63 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ యూరియా వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ రూపొందించిన బోర్డు యందు కనపరచాలని స్టాక్ మరియు ధరల పట్టికను రోజు అప్డేట్ చేయాలని ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయించరాదని ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువులను మాత్రమే విక్రయించాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ డైక్లో రైడ్ గడ్డి మందును 60 రోజులపాటు అమ్మకాలు నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, దుకాణదారులు గడ్డి మందులు అమ్మకాలు చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ పోలీసులు ఇబ్రహీం,ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంత జూటూరులో డి ఎల్ డి ఓ అన్వరాబేగం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 23 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామ సచివాలయాన్ని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బేగం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందితో డి ఎల్ డి వో మాట్లాడుతూ గ్రామంలో హరిత రాయబారులు సేకరించిన తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు ను సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా జనరేట్ చేయడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న వివిధ సర్వేలకు సంబంధించిన ప్రగతిని గురించి ఆమె విచారించారు. సచివాలయంలోని రిజిస్టర్లను, డి ఎల్ డి వో అన్వరాబేగం పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి వెంకట చౌడయ్య, తదితరులు ఉన్నారు.



# సంత జూటూరులో డి ఎల్ డి ఓ అన్వరాబేగం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు -మే 23 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామ సచివాలయాన్ని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బేగం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందితో డి ఎల్ డి వో మాట్లాడుతూ గ్రామంలో హరిత రాయబారులు సేకరించిన తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు ను సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా జనరేట్ చేయడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న వివిధ సర్వేలకు సంబంధించిన ప్రగతిని గురించి ఆమె విచారించారు. సచివాలయంలోని రిజిస్టర్లను, డి ఎల్ డి వో అన్వరాబేగం పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి వెంకట చౌడయ్య, తదితరులు ఉన్నారు.

# ఎద్దు యజమాని పై కేసు నమోదు

**కొలిమిగుండ్ల ( మే 23 ) పల్లె వెలుగు న్యూస్ :-**

కొలిమిగుశీడ్ల మండలంలోని కోటపాడు గ్రామశీలోని ఎద్దు యజమానిపై కేసు నమోదు. వివరాల్లోకి వెళితే కోటపాడు,గ్రామంలో19.05.2026వ తేదీన గంగమ్మ జాతరలో భాగంగా సాయంత్రం బోనాలు తీసుకొచ్చే సమయంలో తిప్పాలమ్మ గారి మూగెన్నకు చెందిన ఎద్దును జనసమూహంలోకి తీసుకురావడం వలన అక్కడ ఉన్న డప్పుల శబ్దానికి ఎద్దు బెదిరి అక్కడ జనాల మీదకు వెళ్లి నలుగురిని గాయపర్చిందని, ఎద్దు వలన గాయపడిన అర్చన తల్లి మాదిగ జయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోనాల సమయంలో అజాగ్రత్తగా ఏద్దు ను జనసమూహంలోకి తెచ్చిన తిప్పాలమ్మ గారి మూగెన్న పై కేసు నమోదు చేసాము అని కొలిమిగుండ్ల సీఐ మద్దినేని రమేష్ బాబు తెలిపారు.

# ప్రాచీన కళలను కాపాడుకుందాం

**ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి.**

**బనగానపల్లె (మే 23) పల్లె వెలుగు న్యూస్ ప్రతినిధి:-**




బనగానపల్లె మండల సిపిఐ కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, ప్రజా నాట్యమండలి సాంస్కృతిక పరిరక్షణ కొరకు ప్రజా చైతన్యం కొరకు ఆట మాటపాట ద్వారా నిరంతరం ప్రజల్లో ఉంటూ సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసిన సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి. నాటి నుండి నేటి వరకు వివిధ కళారూపాలకు శ్రీకారం చుట్టుతూ కళాకారుల సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసింది అంతరించిపోతున్న గ్రామీణ కళలకు వృత్తి జానపద కళాకారులకు అండగా నిలుస్తున్నది అనేకమైన కళారూపాలతో మేల్కొలుపుతూ ముందుకు పోతున్నది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాంస్కృతిక రంగానికి పెద్ద పీట వేయాలని గ్రామీణ జానపద కళాకారులను ఆదుకోవడానికి కళాకారులందరికీ గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని నాటక రంగ కళాకారులకు ఉచిత బస్సు సౌకర్యం కోసం ప్రజానాట్యమండలి పోరాటాలు కొనసాగిస్తూ కళారంగాన్ని కాపాడుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నది. ఈరోజు గోస్పాడు మండలంలో,ప్రజానాట్యమండలి సభ్యత్వం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ సిపిఐ సహాయ కార్యదర్శి, మౌలా,మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# మహిళలే స్వచ్ఛ సారథులు



స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర లక్ష్యం దశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర లక్ష్యం దశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ కావడంతో గ్రామైక్య సంఘాల ద్వారా మహిళా సంఘాలకు చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2018 వరకు చెత్త నుంచి సంపద కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించింది. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక చెత్త నుంచి సంపద కేంద్రాలను నిర్వీర్యం చేసింది.

# బిల్లాలాపురంలో పడకేసిన పారిశుధ్యం





**రోగాల బారిన పడుతున్న గ్రామ ప్రజలు.**

**బిల్లాలాపురం వైపు కనిపించని ప్రత్యేక అధికారి.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లా కేంద్రం మండల పరిధిలోని బిల్లలాపురం గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించడంతో గ్రామ ప్రజల పై దోమలు దండయాత్ర చేయడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో పంచాయతీ ప్రెసిడెంట్ల పాలన ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. బిల్లాలాపురం గ్రామం లో సమస్యలపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామములో పడకేసిన పారిశుధ్యం పై ప్రత్యేక అధికారులు పత్తా లేరని గ్రామ ప్రజలు వాపుతున్నారు. నంద్యాల పట్టణానికి కూతవేటు దూరముల ఉన్న బిల్లలాపురం గ్రామములో పారిశుద్ధ్యం లోపించడంపై పలువురు విమర్శలు చేసుకుంటున్నారు. మండలానికి కూతవేటు దూరములో ఉన్న గ్రామములోని పారిశుధ్యం పరిస్థితి దారుణంగా తయారయిందని పారిశుధ్యం లోపించడంతో ప్రజలు నాన్న ఇబ్బందులకు గురి అవుతూ దోమల దెబ్బకు బిల్లాలాపురం గ్రామ ప్రజలు రోగాలతో సతమతమవుతున్నారని, మండలానికి దూరంగా ఉన్న గ్రామాల పరిస్థితి ఏంటి అని పలువురు విమర్శించుకుంటున్నారు. బిల్లాలాపురం గ్రామంలో లోపించిన పారిశుద్ధం పై గ్రామ ప్రజలు మాట్లాడడానికి కూడా వెనకంజ వేస్తున్నారు. గ్రామ ప్రజలు గ్రామం పరిస్థితి గురించి మీడియాకు తెలిపితే రాజకీయ నాయకులు గ్రామ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తారని, రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో గ్రామ ప్రజలు ఇబ్బందులు గురి కావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రెసిడెంట్ల పదవీకాలం అనంతరం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామ వైపు చూసిన దాఖలాలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. జిల్లా అధికారులు స్పందించి మండలానికి కూత వేట దూరములో ఉన్న బిల్లులాపురం గ్రామంలో పడకేసిన పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలతో పాటు గ్రామ ప్రజలను దోమల భారీ నుండి రోగాల భారీ నుండి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. బిల్లులాపురం గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రత చాలా ఉన్నది. త్వరలో పరిష్కరిస్తాం ప్రత్యేక అధికారి రామ సంజీవరావు. బిల్లులాపురం గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రత చాలా ఉందని త్వరలో పరిష్కరిస్తామని ప్రత్యేక అధికారి రామ సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లాలాపురంలో గ్రామ ఎంట్రన్స్ లో డ్రైనేజీ రోడ్డుపై ప్రవహిస్తుందని, అక్కడ డ్రైనేజీ సమస్య చాలా సంవత్సరాల నుండి గ్రామ ప్రజలకు పీడిస్తుందని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలతో పాటు గ్రామ ఊరి ముందు బాగాన ఉన్న డ్రైనేజీ సమస్య ఎంపీడీవో మేడం తో మాట్లాడి కావలసిన నిధులు ప్రభుత్వంతో తెప్పించుకొని డ్రైనేజ్ సమస్య వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు.



బిల్లాలాపురం గ్రామం ప్రత్యేక అధికారి రామ సంజీవరావు.

# గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో ఆపరేషన్ వజ్రపుహార్ కార్యక్రమం నిర్వహణ



**సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి..**




**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు మరియు మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ వజ్రపుహార్ కార్యక్రమం నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఇన్చార్జా ఏ ఎస్ పి ఎం. జావళి గారి సూచనలతో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఫ్యాక్షన్ .సమస్యాత్మక గ్రామమైన పెసరవాయి గ్రామం నందు తన సిబ్బందితో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితులు మరియు నేరచరిత్ర గల వారి ఇల్లు పరిసర ప్రాంతాలు తనిఖీ చేయడం జరిగింది.అనంతరం అదే గ్రామంలో ఉన్న ఫ్యాక్షన్ పికెట్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అనుమానిత బెల్ట్ షాప్ లు ఇళ్లను కూడా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మహిళలు మరియు పిల్లలపై నేరాలు, ఆస్తి నేరాలు, రహదారి భద్రత/ట్రాఫిక్ నియమ నిబంధనలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ మోసాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, ఫ్యాక్షన్ మరియు రాజకీయ సంబంధిత సమస్యలు, శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత ప్రయోజనాలు, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత మొదలైన అంశాలపై బహిరంగ సభలు నిర్వహించి అవగాహన కల్పించారు ..

పల్లె వెలుగు



# గడ్డి మందు అమ్మకాలు చేయకూడదు:ఏవో







**353 లీటర్ల అమ్మకాలు నిలుపుదల..**


**పారాక్వాట్ గడ్డి మందు వలన కలిగే నష్టాలు..**

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలోని పురుగుమందుల దుకాణాల్లో నిషేధిత పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందు అమ్మకాలు చేయకూడదని మండల వ్యవసాయఅధికారి నాగేశ్వర్ రెడ్డి డీలర్లను హెచ్చరించారు.శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏవో మాట్లాడుతూ.. ఈ తనిఖీల్లో 353 లీటర్ల గడ్డి మందు అమ్మకాలు నిలుపుదల చేసామన్నారు. ప్రాణానికి హాని కలిగించే ప్రమాదకరమైన పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందును 60 రోజులపాటు పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.పారాక్వాట్ గడ్డి మందు వలన వాతావరణ కాలుష్యం పెరుగుతుందని అన్నారు. అరటి పంటలో కలుపు నివారణకు రైతులు ఈ గడ్డి మందును వినియోగిస్తున్నారని, తక్కువ ధరకు లభించడం, సత్వరంగా ఫలితాలు ఇవ్వడం వల్ల దీనికి డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. విషపూరితమైన ఈ గడ్డి మందును ఉపయోగించడం వల్ల వివిధ వ్యాధులు బారిన పడే ప్రమాదముందని, కిడ్నీలు, కాలేయం దెబ్బతినడం, పార్కిన్సన్ వ్యాధి వచ్చే అవకాశముందని తెలిపారు. పంట పొలాల్లో పిచికారి చేయడం వల్ల పంటల నుండి వచ్చే ఆహారపు ధాన్యాలు కలుషితమై మనుషుల ఆరోగ్యానికి వ్యాధులు సంక్రమించే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ఈ గడ్డి మందు వాడకం వలన పశువులకు అనారోగ్యకరమైన వ్యాధులు సంక్రమించి తద్వార మానవాళికి అనారోగ్య సమస్యలు సంక్రమించే అవకాశాలు అధికంగా ఉంటాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ గడ్డి మందును రైతులకు,వ్యవసాయ వాడకానికి అమ్మకానికి నిషేధించడం జరిగిందని అన్నారు. కాబట్టి రైతులు ఎవరు కూడా ఈ గడ్డి మందును కొనుగోలు చేయకూడదని తెలియజేశారు. డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమించి అమ్మితే వారు శాఖా పరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.అంతేకాకుండా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఓటర్ల జాబితా ఖచ్చితత్వానికి ఎస్ఐఆర్ కీలకం





**కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

**ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో సమావేశం**

**కర్నూలు నియోజకవర్గంలో 58.04 శాతం ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి**

**జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం**

**ఫారమ్-6, 7, 8లను సమర్థవంతంగా వినియోగించాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత కోసం భారత ఎన్నికల సంఘం చేపడుతున్న “స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్” కార్యక్రమానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2002 జనవరి 1 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకొని ప్రస్తుత ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నట్లు పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో 22-05-2026 నాటికి మొత్తం 2,74,607 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,59,375 మంది ఓటర్లకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తైందని, ఇది 58.04 శాతమని పేర్కొన్నారు. ఇంకా 1,15,232 మంది ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.జూన్ 15, 2026 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని, బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలు నమోదు చేయాలని, పేరు లేనిపక్షంలో కుటుంబ సభ్యుల వివరాలు పొందుపరచాలని సూచించారు.ఎన్యుమరేషన్ ఫారంతో పాటు ఓటరు పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఈపిక్ నంబర్ ఉన్నట్లయితే, కొత్త కలర్ ఫోటో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారి సంతకం చేసిన ఒక ఫారాన్ని రసీదుగా ఓటరుకు అందజేస్తారని చెప్పారు. డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీల గుర్తింపు, తొలగింపు, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణలు మరియు తొలగింపుల కోసం ఫారమ్-6, ఫారమ్-7, ఫారమ్-8లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.ఎన్నికల సంఘం తరపున బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్, డీఎస్ఈలు ఫారమ్-6, 7, 8 ప్రక్రియ నిర్వహిస్తున్నందున రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో సమన్వయం పెంచి ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.జూలై 21, 2026న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని, అనంతరం జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించబడతాయని తెలిపారు. ఉద్యోగం, ఉపాధి, విద్య కారణంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు తమ కుటుంబ సభ్యుల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్.జి.వి. కృష్ణ, అదనపు కమిషనర్, తహశీల్దార్ డి. రవీకుమార్, ఎస్ఈ రమణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ సుబ్బన్న, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎవరికి భయ పడవద్దు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా మాజీ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల మండలం బిఎల్ఏ లకు దిశా నిర్దేశం**



**బేతంచెర్ల మే 23 ( పల్లెవెలుగు ) :--**

స్థానిక సంస్థల సమరం ఆసన్నమైందని ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చుని వాటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శనివారం బేతంచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీూా లు పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు,కార్యకర్తలు అభిమానులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విజయం సాధించడానికి కృషి చేయాలని ఎవరికి భయపడవలసిన పనిలేదని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా స్థానిక సమరంలో విజయం సాధిస్తే 2029 ఎన్నికల నాటికి మరింతగా పార్టీ బలోపేతం చేస్తూ విజయం సాధించడానికి సులభంగా ఉంటుందని సూచించారు. కావున ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేసి విజయానికి తోడ్పాటు అందించడానికి కృషి చేయాలి అన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే బాధ్యత తనపై ఉందని నేను చూసుకుంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ ర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, బేతంచెర్ల టౌన్, మండల, దీూాలు కౌన్సిలర్ లు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, ఆయా కమిటీల అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కొత్తూరు ఆలయ అభివృద్ధికి 70 వేలు విరాళం

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**పల్లె వెలుగు పాణ్యం.**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 70 వేలు భక్తులు శనివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన చిన్న జగదీష్ ధర్మపత్ని గీత వారి కుటుంబ సభ్యులు, వారికి శ్రీ స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా ఆలయమునకు 70 వేలు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్ర పటము, ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నమ్మకమే మనిషికి అసలైన ఊపిరి



:మే 23 పల్లె వెలుగు

మనిషి జీవితం నమ్మకంపునాదుల మీద సాగుతుంది. వ్యక్తుల మధ్య ఉత్పత్తి దారుల మధ్య ఉన్న నమ్మకమే వ్యాపార అభివృద్ధికి ఊతంగా నిలుస్తుంది. నమ్మకం వమ్మైతే జీవితం సమస్యల సుడి గుండమై ఆర్థాంతంగానే ముగిసిపోతుంది. దంపతుల మధ్య నమ్మకమే సంసార రథాన్ని నడిపిస్తుంది. వ్యక్తుల మధ్య కోరికల ఏకీకరణ నమ్మకానికి దారి చూపుతుంది ఇంటికి పునాది ఎంత ముఖ్యమోబంధానికి నమ్మకం అంతే ముఖ్యం గుండెల్లో నిజాయితీ లేకపోతేమనుషుల మధ్య మమకారం మిగలదు ఆర్ధత అంతరిస్తుంది. నమ్మకం కోల్పోయిన మనిషి జీవితం అనుమానపు ముళ్ళ బాటలో సాగే పయనం లాంటిది నరకానికిప్రతి రూపమై వేధిస్తుంది నమ్మకమే మనిషికి నిజమైన ఊపిరి నాణ్యతతో చేసే పనులతోనే నిజమైన వెలుగు వస్తుంది.నమ్మకం నాణ్యత లేని జీవితం వ్యధా భరితం ఆందోళనలకు నిలయంమాట ఇస్తే తప్పని వ్యక్తిత్వం నమ్మకానికి నిలువెత్తు రూపం మాటల్లో చూపే మోసాలు కాదు చేతుల్లో చూపే నమ్మకమే నిన్ను సమాజంలో స్ఫూర్తిగా నిలుపుతుంది.ఊపిరి లేనిదే మనిషి బతుకదుఉనికి లేనిదే గుర్తింపు రాదు నమ్మకం నాణ్యతతోడుంటే నీ కీర్తి ఎప్పటికీ చెడిపోదు నమ్మకం అనే వృక్షాన్ని పెంచుదాం.మోసం కుట్రలు లేని వికసితభారత్ లక్ష్య సాధనకు అంకితమై భారత కీర్తిప్రతిష్ఠలు పెంచుదాం. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం కాలమిస్ట్ రచయిత.

# నన్ను తెలివి తక్కువ వాడు అనొద్దు -కావాలంటే అలా అనండి



తనను తెలివి తక్కువ వాడు అనవద్దని, కావాలంటే ప్రతిభావంతుడైన నిరంకుశ నియంత అని పిలుచుకోండని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. శుక్రవారం న్యూయార్క్ లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్న ట్రంప్ తన మానసిక సామర్థ్యం గురించి మాట్లాడారు. తనను ఎవరైనా తెలివి తక్కువ వాడని అంటే విపరీతంగా బాధపడతానని చెప్పుకొచ్చారు. తనను తెలివి తక్కువ వాడు అనవద్దని, కావాలంటే ప్రతిభావంతుడైన నిరంకుశ నియంత అని పిలుచుకోండని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. శుక్రవారం న్యూయార్క్ లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్న ట్రంప్ తన మానసిక సామర్థ్యం గురించి మాట్లాడారు. తనను ఎవరైనా తెలివి తక్కువ వాడని అంటే విపరీతంగా బాధపడతానని చెప్పుకొచ్చారు. మీరు కలిసిన వారిలోకెల్లా తానే అత్యంత తెలివైన వ్యక్తినని ట్రంప్ ఓ ర్యాలీలో పాల్గొన్న జనసమూహంతో అన్నారు. 'మరి మీకు తెలివైన వ్యక్తి అధ్యక్షుడిగా ఉండాలని లేదా..?' అని ప్రశ్నించారు. వాస్తవానికి ఆ ర్యాలీ ద్రవ్యోల్బణం, అందుబాటు ధరల గురించి ఉద్దేశించినది. కానీ ట్రంప్ మాత్రం తన మానసిక ఆరోగ్యం గురించే ఎక్కువగా మాట్లాడారు. తన తెలివి గురించి పరీక్షించుకునేందుకు ఓ వైద్యుడిని కలిసి టెస్ట్ కూడా చేయించుకున్నానని చెప్పారు. డాక్టర్ తనకు ఒక మేధోపరమైన పరీక్ష నిర్వహించారని, అందులో తాను అత్యధిక మార్కులు సంపాదించుకున్నానని ట్రంప్ తెలిపారు. తాను ఉత్తీర్ణత సాధించానని ట్రంప్ చెప్పుకుంటున్న 'మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్' అనేది మతిమరుపు వ్యాధిని (డిమెన్షియాను) గుర్తించడానికి చేసే ఒక పరీక్ష కాగా.. వైద్యులు నిర్వహించిన ఆ పరీక్షలో తాను మూడుసార్లు ఉత్తీర్ణుడనయ్యానని ట్రంప్ చెప్పారు.

# ఇంకా పూర్తికాలేదు సార్

టెక్కలి, మే 23



టెక్కలి మండలం రావివలస గ్రామస్థులకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కల్యాణ్.. 'మన ఊరు.. మాటామంతి' కింద ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చాలని స్థానికులు కోరుతున్నారు. రావివలస గ్రామాన్ని అభివృద్ధి చేసేలా, ప్రజలతో మమేకమై.. వారి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'మన ఊరి కోసం మాటామంతి' అనే స్క్రీన్‌గ్రీవెన్స్ కార్యక్రమానికి పవన్‌కల్యాణ్ శ్రీకారం చుట్టారు. రావివలస కొత్తకాలనీ నుంచి చిన్ననారాయణపురం రహదారి ఇదీ..రావివలసలో 'మన ఊరు– మాటామంతి'కి ఏడాది పూర్తి.టెక్కలి మండలం రావివలస గ్రామస్థులకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కల్యాణ్.. 'మన ఊరు.. మాటామంతి' కింద ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చాలని స్థానికులు కోరుతున్నారు. రావివలస గ్రామాన్ని అభివృద్ధి చేసేలా, ప్రజలతో మమేకమై.. వారి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'మన ఊరి కోసం మాటామంతి' అనే స్క్రీన్‌గ్రీవెన్స్ కార్యక్రమానికి పవన్‌కల్యాణ్ శ్రీకారం చుట్టారు. గతేడాది మే 22న టెక్కలిలోని ఓ థియేటర్ వేదికగా రావివలస గ్రామస్థులతో మాట్లాడి.. వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. తక్షణమే పరిష్కరించేలా ఆదేశాలు జారీచేశారు. ప్రజల అభ్యర్థన మేరకు రావివలసలో వివిధ అభివృద్ధి పనులకు సుమారు రూ. 15కోట్లు కేటాయిస్తామని అధికారులు చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేదు









**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో వచ్చిన ప్రతి పిటిషన్‌పై వేగవంతమైన చర్యలు**

**బాధ్యతారాహిత్యానికి కఠిన చర్యలు తప్పవు**

**ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 23 పల్లె వెలుగు

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిగణియా మాట్లాడుతూ, "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులపై అధికారులు వేగవంతంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెండో వారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. గత వారం స్వీకరించిన 586 పిటిషన్లను అదే రోజు స్కాన్ చేసి సంబంధిత అధికారులకు పంపించి, వాటిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించామని తెలిపారు. దాదాపు అన్ని పిటిషన్లపై ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న వాటిని ఈ వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వారం కూడా 500కు పైగా వినతులు స్వీకరించామని, వాటిలో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రహదారులు, కల్వర్టులు, బ్రిడ్జిలు, హౌసింగ్ బిల్లులు, సదరం సర్టిఫికెట్లు, రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్' పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఇటీవల విడుదలైన మెమో ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంట్ స్థలాన్ని లేఅవుట్లలో స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న అర్హులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పట్టాలు అందజేయాలని తహసిల్దార్లకు సూచించారు. కొత్తగా వచ్చే ప్రతి దరఖాస్తును సచివాలయాల ద్వారా స్వీకరించి అర్హతను నిర్ధారించిన తర్వాత మాత్రమే పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలని, "సచివాలయంలో దరఖాస్తు పెట్టుకోండి" అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. "సైట్ ఓపెన్ కాలేదు", "తర్వాత పెడతాం" వంటి కారణాలతో దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుగా మార్క్ అయిన పిటిషన్లను సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, నిర్లక్ష్యంగా రిజెక్ట్ చేసే చర్యలు సహించబోమన్నారు. గతంలో కొన్ని బాధ్యతారాహిత్యపు సమాధానాలు తన దృష్టికి వచ్చాయని, ఇకపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఫైనాన్షియల్ అంశాలకు సంబంధించిన పిటిషన్లను సంబంధిత జిల్లా అధికారుల ద్వారా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని, అవసరమైన నిధులను ఎన్‌ఆర్‌ఈజీఎస్, డీఎంఎఫ్



లేదా శాఖల నిధుల ద్వారా సమకూర్చే అంశాన్ని స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. నిధులు అందుబాటులో లేని పక్షంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే అంశాన్ని కూడా నివేదికల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కేవలం అంచనాలు సిద్ధం చేసి ఫైళ్లను పంపడం వల్ల ప్రయోజనం లేదని, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను సమగ్రంగా తెలియజేయాలని వాటర్ రిసోర్సెస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అసంబద్ధమైన సమాధానాలు అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోర్టు వ్యవహారాలు లేదా చట్టపరమైన అంశాలకు సంబంధించిన కేసుల్లోనూ ప్రజలకు సమయానుకూల సమాచారం అందించి నమ్మకం కల్పించాలని సూచించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, గత వారం నిర్వహించిన స్పందన కార్యక్రమం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు వారాలకే పరిమితం చేయకుండా నిరంతరం కొనసాగిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కేవలం ఫైళ్లను ఒక శాఖ నుండి మరో శాఖకు పంపించడం కాకుండా పనులు పూర్తయ్యేలా అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ బిల్లులకు సంబంధించి రూ.49 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారని, ఇలాంటి ఆర్థిక సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ సహా అన్ని శాఖల అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు దొర్నిపాడు మండలం రామచంద్రపురం–ఫాంపల్లి గ్రామానికి చెందిన రాళ్లబండి హరికృష్ణ తన సర్వే నంబర్ 476/1/2లోని సుమారు 3.60 సెంట్ల వ్యవసాయ భూమి కేసీ కాలువలో పేరుకుపోయిన పూడిక కారణంగా ప్రభావితమైందని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలువ పూడిక తొలగించి నష్టాన్ని అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన కాల్వ సుబ్బమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి జీవనోపాధికి వితంతు పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి అందజేశారు. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణం, క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు.లి

# నంద్యాల పట్టణ గోల్డ్, సిల్వర్ షాపుల నిర్వాహకులతో పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశం





**దుకాణాల్లో నాణ్యమైన సీసీటీవీ, అలారం వ్యవస్థలు తప్పనిసరి: ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ .**

**అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి.**

**వ్యాపారులకు పోలీసుల కీలక సూచనలు.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

రాష్ట్రవ్యాప్తంగా మరియు రెండు తెలుగు రాష్ట్రాలలో ఇటీవల గోల్డ్ షాపులపై జరుగుతున్న దొంగతనాలు, దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకొని, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణ పరిధిలోని గోల్డ్, సిల్వర్ షాపుల నిర్వాహకులు, స్వర్ణకారులు మరియు సంబంధిత వ్యాపారులతో సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఒక ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఒకటవ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి మరియు నంద్యాల సిసిఎస్ సీఐ సురేష్ పాల్గొని, వ్యాపారులకు భద్రతపై పలు కీలక సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వ్యాపార సంస్థల భద్రత కోసం పోలీస్ శాఖ సూచించే ముందస్తు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యాపారుల అప్రమత్తత మరియు పోలీస్ శాఖతో సమన్వయం ద్వారానే దొంగతనాలు, దోపిడీ ఘటనలను సమర్థవంతంగా అరికట్టవచ్చని వారు స్పష్టం చేశారు. **పోలీస్ శాఖ జారీ చేసిన ముఖ్యమైన భద్రతా సూచనలు: 24 గంటల** **సీసీటీవీ నిఘా:** దుకాణం లోపల, బయట, ప్రవేశ ద్వారాలు మరియు నగలు నిల్వ చేసే ప్రాంతాల్లో 24 గంటలూ రికార్డయ్యేలా నాణ్యమైన సి సి టి వి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి వేళల్లో అక్రమ ప్రవేశాలను నిరోధించడానికి 'బర్గ్లర్ అలారం' వ్యవస్థలను అమర్చాలి. షట్టర్లు, లాకర్లకు డబుల్ లాక్ లేదా డిజిటల్ లాక్ విధానాన్ని ఉపయోగించాలి. అధిక విలువ కలిగిన బంగారం, వెండి వస్తువులను రాత్రి వేళల్లో సాధారణ ప్రదర్శనలో ఉంచకుండా సురక్షితమైన లాకర్లలో భద్రపరచాలి. దుకాణంలో పనిచేసే ఉద్యోగుల ఆధార్, ఫోన్ నంబర్, చిరునామా వంటి పూర్తి వివరాలను సేకరించి ధృవీకరించుకోవాలి. బయటి రాష్ట్రాల నుండి వచ్చిన అపరిచిత వ్యక్తులతో పెద్ద మొత్తంలో లావాదేవీలు చేసేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. షాపులు తెరిచేటప్పుడు మరియు మూసివేసే సమయాల్లో ఒంటరిగా ఉండకూడదు. వీలైనంత వరకు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉండటం శ్రేయస్కరం. నగల కొనుగోలు మరియు అమ్మకాలకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలి. దుకాణం చుట్టుపక్కల రాత్రి వేళల్లో సరిపడా లైటింగ్ (వెలుతురు) ఉండేలా చూసుకోవాలి. అలాగే కాలానుగుణంగా సీసీటీవీ, అలారాలు పనిచేస్తున్నాయో లేదో 'సెక్యూరిటీ ఆడిట్' చేసుకోవాలి. సోషల్ మీడియాలో గానీ, ఇతర బాహ్య ప్రదేశాలలో గానీ బంగారం నిల్వలు మరియు పెద్ద లావాదేవీల వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. దుకాణాల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనించినా లేదా రెక్కీ నిర్వహిస్తున్నట్లు అనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్లకు లేదా డయల్ 112/100 కు సమాచారం అందించాలి. వ్యాపార సంఘాల ద్వారా పరస్పరం సమాచారాన్ని పంచుకుంటూ పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# డెడికేషన్ కమిటీ చైర్మన్ ను కలిసిన దూదేకుల సంక్షేమ సంఘం నాయకులు






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

స్థానిక సంస్థలలో దూదేకుల వారికి న్యాయం చేకూర్చాలని కోరుతూ దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో డెడికేషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల నంద్యాల పట్టణ సెక్రెటరీ ఆదాం సాహెబ్ జిల్లా కోశాధికారి హుస్సేన్ అప్ప జిల్లా కమిటీ సభ్యులు డిజిటల్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై అధ్యయనం నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకుల నుంచి వినతులను స్వీకరించిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్) ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా , డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి డి.సి.ఎస్. రాజు, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి సమావేశం



నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ లో సుమారు గంటకుపైగా వీరి సమావేశం కొనసాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై వారు చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధాని నరేంద్ర మోదీ తో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ లో సుమారు గంటకుపైగా వీరి సమావేశం కొనసాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై వారు చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అదేవిధంగా వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపైనా ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. శనివారం ఉదయం అమెరికా నుంచి నేరుగా కోల్‌కతా చేరుకున్న రూబియో.. మదర్ థెరీసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. సతీమణి జీనెట్‌తో కలిసి అక్కడికి వెళ్లిన ఆయన థెరీసాకు నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవా తత్వాన్ని కొనియాడుతూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. భారత పర్యటనలో భాగంగా మే 26న ఢిల్లీలో జరగనున్న క్వాడ్ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశంలో రూబియో పాల్గొననున్నారు. ఈ కూటమిలో భారత్ సహా ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా భాగస్వాములుగా ఉన్నాయి.

# యురేనియం అప్పగించాల్సిందే



ఇరాన్‌కు స్పష్టం చేసిన మార్కో రుబియో ఇరాన్ అణ్వాయుధం కలిగి ఉండటానికి ఎంతమాత్రం అంగీకరించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. తమకు యురేనియం అప్పగించాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధం కలిగి ఉండటానికి ఎంతమాత్రం అంగీకరించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. తమకు యురేనియం అప్పగించాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. ఇండియా పర్యటనలో ఉన్న మార్కో రుబియో.. ఇరాన్‌తో యుద్ధం, శాంతి చర్చలపై న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌తో చర్చల్లో పురోగతి ఉందని మార్కో రుబియో అన్నారు. త్వరలోనే ఇరాన్‌తో శాంతి చర్చలు కొలిక్కి వస్తాయని రూబియో ఆశాభావం వ్యక్తం చేశారు. శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ అప్పగించాల్సిందే అని స్పష్టం చేశారు. ప్రపంచంలో చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి అందుబాటులో తెరిచే ఉంటుందని ఎలాంటి టోల్ ఉండదన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అద్భుతంగా డీల్ చేస్తున్నారని రూబియో ప్రశంసించారు. రిపబ్లిక్ నేతలు ఇలాంటి పరిస్తితిని ద్వైపాక్షిక విధానంలో పరిష్కరిస్తారని చెప్పారు. ద్వైపాక్షిక చర్చల ద్వారానే ఇరాన్ యుద్ధం లాంటి సమస్యల్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నారని రుబియో వ్యాఖ్యానించారు. శాంతి మార్గం ద్వారా ఇరాన్ యుద్ధాన్ని ఆపేందుకు తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. చమురు మార్కెట్‌లో ఇరాన్‌ను ఎప్పుడూ ప్రపంచంలో లీడర్‌గా ఎదగనీయబోమని రుబియో వెల్లడించారు. అమెరికా ఎనర్జీ ఉత్పత్తులు ఇండియాకు ఉపయోగపడతాయని చెప్పారు. అంతకుముందు ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిస్థితులపై ప్రధాని మోదీతో రుబియో చర్చించారు. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధాన్ని ముగించాలని రుబియోకు మోదీ సూచించారు. ఇదే సమయంలో తాము అటు ఇరాన్, ఇటు ఇజ్రాయెల్ నేతలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ప్రధాని చెప్పారు.

# భారత్‌ను చూసి సభ్యత నేర్చుకోండి



అమెరికా విదేశాంగ మంత్రికి ఇరాన్ సూచన నాలుగు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్ కు చేరుకున్నారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి భారత్ కు చేరుకున్నారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది. యుద్ధం ముగింపు చర్చలు కొనసాగుతున్న క్రమంలో అగ్రరాజ్యానికి చెందిన కొందరు నేతలు ఇరాన్‌తో ప్రవర్తిస్తున్న తీరు నేపథ్యంలో ఆ దేశ కాన్సులేట్ ఈ పోస్టు చేసింది. తన పర్యటనలో భాగంగా తొలుత కోల్‌కతా చేరుకున్న అమెరికా మంత్రి మార్కో రూబియో అక్కడ మదర్ థెరెసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. అనంతరం ఢిల్లీలోని 'సేవా తీర్థ్' లో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్‌తో ఆదివారం విస్తృత చర్చలు జరపనున్నారు. ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది. యుద్ధం ముగింపు చర్చలు కొనసాగుతున్న క్రమంలో అగ్రరాజ్యానికి చెందిన కొందరు నేతలు ఇరాన్‌తో ప్రవర్తిస్తున్న తీరు నేపథ్యంలో ఆ దేశ కాన్సులేట్ ఈ పోస్టు చేసింది. తన పర్యటనలో భాగంగా తొలుత కోల్‌కతా చేరుకున్న అమెరికా మంత్రి మార్కో రూబియో అక్కడ మదర్ థెరెసా స్థాపించిన మిషనరీఃఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది. యుద్ధం ముగింపు చర్చలు కొనసాగుతున్న క్రమంలో అగ్రరాజ్యానికి చెందిన కొందరు నేతలు ఇరాన్‌తో ప్రవర్తిస్తున్న తీరు నేపథ్యంలో ఆ దేశ కాన్సులేట్ ఈ పోస్టు చేసింది. తన పర్యటనలో భాగంగా తొలుత కోల్‌కతా చేరుకున్న అమెరికా మంత్రి మార్కో రూబియో అక్కడ మదర్ థెరెసా స్థాపించిన మిషనరీఃఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది.

పల్లె వెలుగు

ఆదివారం 24-05-2026

# జొన్న రైతులకు అండగా వైకాపా యువజన విభాగం తరుపున మూడవ రోజు అన్నదానం కార్యక్రమం





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

గత మూడు రోజులుగా స్థానిక గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్న జొన్న రైతులకు వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో శనివారం నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి భోజన వసతి కల్పించారు. రైతులు తిండి తిప్పలు మానేసి గోదాముల వద్దే బండ్లు నిలుపుకొని ఇబ్బందులు గమనించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా వారిని తక్షణమే ఆదుకోవాలని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని అధికారులు కోరడమైనది. దీనిపై స్పందించిన జిల్లా వైకాపా యువజన విభాగం నేతృత్వంలో రైతులకు మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సద్దల చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ అన్నదాతల కష్టాలను గుర్తించి అండగా నిలవడమే తమ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సూర్య నారాయణ రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోపవరం జయప్రకాష్ నారాయణ రెడ్డి,కొణిదేడు మధుసూదన్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇష్టపడే పానీయం టీ

**మే 23 పల్లె వెలుగు**

అసలు ఎక్కడ ఎవరు తయారు చేశారు.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రోజును ఒక కప్పు టీతో ప్రారంభిస్తారు. భారతీయుల జీవితంలో చాయ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రపు చిట్‌చాట్‌ల వరకు టీ దైనందిన జీవితంలో భాగమైపోయింది. అయితే ఇప్పుడు భారతీయుల అభిమాన పానీయంగా మారిన టీ అసలు పుట్టింది మాత్రం భారత్‌లో కాదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రోజును ఒక కప్పు టీతో ప్రారంభిస్తారు. భారతీయుల జీవితంలో చాయ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రపు చిట్‌చాట్‌ల వరకు టీ దైనందిన జీవితంలో భాగమైపోయింది. అయితే ఇప్పుడు భారతీయుల అభిమాన పానీయంగా మారిన టీ అసలు పుట్టింది మాత్రం భారత్‌లో కాదు. వేల సంవత్సరాల క్రితమే చైనాలో టీ చరిత్ర ప్రారంభమైంది. టీ ఆవిష్కరణకు సంబంధించిన కథ దాదాపు 5 వేల సంవత్సరాల క్రితం చైనాలోని యున్నాన్ ప్రాంతంతో ముడిపడి ఉంది. చారిత్రక కథనాల ప్రకారం చైనా చక్రవర్తి షెన్ నాంగ్ ఒక చెట్టు కింద కూర్చుని ఉండగా పక్కనే నీరు మరుగుతుండేది. ఆ సమయంలో చెట్టు ఆకులు కొన్ని ఆ వేడి నీటిలో పడిపోయాయి. ఆ నీటిని రుచి చూసిన చక్రవర్తి దాని ప్రత్యేక రుచి, ఉల్లాసాన్ని చూసి ఆశ్చర్యపోయాడట. దాన్నే ప్రపంచంలో తొలి టీ కప్పుగా భావిస్తారు. చైనాలో అలాగే తాగుతారు.. తర్వాత అనేక శతాబ్దాల పాటు చైనాలో టీని కేవలం పానీయంగా మాత్రమే కాకుండా ఔషధంగా కూడా భావించేవారు. టీ తాగితే మెదడు చురుకుగా పనిచేస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని, శరీరానికి శక్తి వస్తుందని అక్కడి ప్రజలు నమ్మేవారు. క్రమంగా టీ వారి దైనందిన జీవితంలో భాగమై, ఆ తర్వాత ప్రత్యేక కళారూపంగా కూడా మారింది. చైనాలో సాధారణంగా టీని పాలు, చక్కెర లేకుండా స్వచ్ఛమైన రూపంలోనే తాగుతారు. అలా తాగితే టీ ఆకుల సహజ రుచి పూర్తిగా ఆస్వాదించవచ్చని భావిస్తారు. చైనా వ్యాపారుల ద్వారా టీ యూరప్‌కు చేరింది. 17వ శతాబ్దానికి బ్రిటిష్ ప్రజలు టీకి బాగా అలవాటు పడ్డారు. అయితే టీ వ్యాపారంపై పూర్తిగా చైనాకే ఆధిపత్యం ఉండటంతో బ్రిటన్ కొత్త మార్గాలను వెతకడం ప్రారంభించింది. అదే సమయంలో భారత్‌లో టీ సాగు ప్రారంభమైంది. 20వ శతాబ్దంలో భారత్‌లోకి.. మొదట బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ చైనా టీ విత్తనాలను భారత్‌లో నాటే ప్రయత్నం చేసింది. కానీ అసలు మలుపు అస్సాంలో సహజంగా పెరుగుతున్న అడవి టీ మొక్కలను గుర్తించిన తర్వాత వచ్చింది. ఈ టీ రకం చైనా టీ మొక్కలకంటే భిన్నంగా ఉండేది. దీని ఆకులు పెద్దగా ఉండటంతో పాటు చక్కని రుచిని ఇస్తుండేవి. బ్లాక్ టీ తయారికి ఇది ఎంతో అనుకూలంగా మారింది. ఆ తర్వాత అస్సాం,



డార్జిలింగ్, నీలగిరి వంటి ప్రాంతాల్లో భారీ స్థాయిలో టీ తోటలు ఏర్పడ్డాయి. అయితే ప్రారంభంలో భారత్‌లో పండించిన టీ ఆకులను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. భారతీయులు అప్పట్లో పెద్దగా టీ తాగేవారు కాదు. 20వ శతాబ్దంలో జరిగిన ప్రచార కార్యక్రమాల తర్వాతే టీ భారతీయ ఇళ్లలో సాధారణ పానీయంగా మారింది. టీని భారత్ పూర్తిగా కొత్త రూపంలో మార్చింది. చైనాలో స్వచ్ఛమైన టీకి ప్రాధాన్యం ఇస్తే, భారతీయులు అందులో పాలు, చక్కెర, అల్లం, యాలకులు, లవంగాలు వంటి మసాలాలు కలిపారు. అలా మసాలా చాయ్ అనే ప్రత్యేక రుచికరమైన పానీయం రూపుదిద్దుకుంది. భిన్న రకాల రుచులు.. చైనా టీ సాధారణంగా మృదువైన, సున్నితమైన రుచితో ఉండి నెమ్మదిగా ఆస్వాదించేందుకు అనుకూలంగా ఉంటుంది. భారతీయ టీ మాత్రం ఘాటుగా, బలమైన రుచితో వెంటనే ఉత్సాహాన్ని ఇచ్చేలా ఉంటుంది. టీ తాగే విధానంలో కూడా రెండు దేశాల మధ్య తేడా కనిపిస్తుంది. చైనాలో టీ తాగడం ప్రశాంతత, ధ్యానంతో ముడిపడి ఉంటే, భారత్‌లో టీ అనేది సంభాషణలతో ముడిపడి ఉంటుంది. కుటుంబ చర్చలు, ఆఫీస్ విరామాలు, రైలు ప్రయాణాలు, స్నేహితుల కబుర్లు అన్నింటిలోనూ చాయ్ ప్రత్యేక భాగంగా మారిపోయింది. టీ చైనాలో పుట్టినా, దానికి కొత్త వ్యక్తిత్వాన్ని ఇచ్చింది మాత్రం భారత్ అనే చెప్పాలి. కానీ అసలు మలుపు అస్సాంలో సహజంగా పెరుగుతున్న అడవి టీ మొక్కలను గుర్తించిన తర్వాత వచ్చింది. ఈ టీ రకం చైనా టీ మొక్కలకంటే భిన్నంగా ఉండేది. దీని ఆకులు పెద్దగా ఉండటంతో పాటు చక్కని రుచిని ఇస్తుండేవి. బ్లాక్ టీ తయారికి ఇది ఎంతో అనుకూలంగా మారింది. ఆ తర్వాత అస్సాం, డార్జిలింగ్, నీలగిరి వంటి ప్రాంతాల్లో భారీ స్థాయిలో టీ తోటలు ఏర్పడ్డాయి. అయితే ప్రారంభంలో భారత్‌లో పండించిన టీ ఆకులను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. భారతీయులు అప్పట్లో పెద్దగా టీ తాగేవారు కాదు. 20వ శతాబ్దంలో జరిగిన ప్రచార కార్యక్రమాల తర్వాతే టీ భారతీయ ఇళ్లలో సాధారణ పానీయంగా మారింది. టీని భారత్ పూర్తిగా కొత్త రూపంలో మార్చింది. చైనాలో స్వచ్ఛమైన టీకి ప్రాధాన్యం ఇస్తే, భారతీయులు అందులో పాలు, చక్కెర, అల్లం, యాలకులు, లవంగాలు వంటి మసాలాలు కలిపారు. అలా మసాలా చాయ్ అనే ప్రత్యేక రుచికరమైన పానీయం రూపుదిద్దుకుంది. భిన్న రకాల రుచులు.. చైనా టీ సాధారణంగా మృదువైన, సున్నితమైన రుచితో ఉండి నెమ్మదిగా ఆస్వాదించేందుకు అనుకూలంగా ఉంటుంది. భారతీయ టీ మాత్రం ఘాటుగా, బలమైన రుచితో వెంటనే ఉత్సాహాన్ని ఇచ్చేలా ఉంటుంది. టీ తాగే విధానంలో కూడా రెండు దేశాల మధ్య తేడా కనిపిస్తుంది. చైనాలో టీ తాగడం ప్రశాంతత, ధ్యానంతో ముడిపడి ఉంటే, భారత్‌లో టీ అనేది సంభాషణలతో ముడిపడి ఉంటుంది. కుటుంబ చర్చలు, ఆఫీస్ విరామాలు, రైలు ప్రయాణాలు, కానీ అసలు మలుపు అస్సాంలో సహజంగా పెరుగుతున్న అడవి టీ మొక్కలను గుర్తించిన తర్వాత వచ్చింది. ఈ టీ రకం చైనా టీ మొక్కలకంటే భిన్నంగా ఉండేది. దీని ఆకులు పెద్దగా ఉండటంతో పాటు చక్కని రుచిని ఇస్తుండేవి. బ్లాక్ టీ తయారికి ఇది ఎంతో అనుకూలంగా మారింది. ఆ తర్వాత అస్సాం, డార్జిలింగ్, నీలగిరి వంటి ప్రాంతాల్లో భారీ స్థాయిలో టీ తోటలు ఏర్పడ్డాయి. అయితే ప్రారంభంలో భారత్‌లో పండించిన టీ ఆకులను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. భారతీయులు అప్పట్లో పెద్దగా టీ తాగేవారు కాదు. 20వ శతాబ్దంలో జరిగిన ప్రచార కార్యక్రమాల తర్వాతే టీ భారతీయ ఇళ్లలో సాధారణ పానీయంగా మారింది. టీని భారత్ పూర్తిగా కొత్త రూపంలో మార్చింది. చైనాలో స్వచ్ఛమైన టీకి ప్రాధాన్యం ఇస్తే, భారతీయులు అందులో పాలు, చక్కెర, అల్లం, యాలకులు, లవంగాలు వంటి మసాలాలు కలిపారు. అలా మసాలా చాయ్ అనే ప్రత్యేక రుచికరమైన పానీయం రూపుదిద్దుకుంది. భిన్న రకాల రుచులు.. చైనా టీ సాధారణంగా మృదువైన, సున్నితమైన రుచితో ఉండి నెమ్మదిగా ఆస్వాదించేందుకు అనుకూలంగా ఉంటుంది. భారతీయ టీ మాత్రం ఘాటుగా, బలమైన రుచితో వెంటనే ఉత్సాహాన్ని ఇచ్చేలా ఉంటుంది. టీ తాగే విధానంలో కూడా రెండు దేశాల మధ్య తేడా కనిపిస్తుంది. చైనాలో టీ తాగడం ప్రశాంతత, ధ్యానంతో ముడిపడి ఉంటే, భారత్‌లో టీ అనేది సంభాషణలతో ముడిపడి ఉంటుంది. అడవి టీ మొక్కలను గుర్తించిన తర్వాత వచ్చింది. ఈ టీ రకం చైనా టీ మొక్కలకంటే భిన్నంగా ఉండేది. దీని ఆకులు పెద్దగా ఉండటంతో పాటు చక్కని రుచిని ఇస్తుండేవి. బ్లాక్ టీ తయారికి ఇది ఎంతో అనుకూలంగా మారింది. ఆ తర్వాత అస్సాం, డార్జిలింగ్, నీలగిరి వంటి ప్రాంతాల్లో భారీ స్థాయిలో టీ తోటలు ఏర్పడ్డాయి. అయితే ప్రారంభంలో భారత్‌లో పండించిన టీ ఆకులను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. కుటుంబ చర్చలు, ఆఫీస్ విరామాలు, రైలు ప్రయాణాలు, వేల సంవత్సరాల క్రితం చైనా పర్వతాల్లో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు భారతీయుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.

# డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకాను చంపేందుకు కుట్ర



ఇరాన్‌లో శిక్షణ పొందిన ఇరాక్ ఉగ్రవాది అరెస్టు ఇరాన్‌అమెరికా మధ్య ఉద్రిక్తత మళ్లీ పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకా ట్రంప్‌ను చంపేందుకు ఇరాన్, ఇరాక్ కలిసి పన్నిన కుట్ర బయటపడింది. డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకాను చంపేందుకు కుట్ర.. ఇరాన్‌లో శిక్షణ పొందిన ఇరాక్ ఉగ్రవాది అరెస్టు. ఇరాన్‌అమెరికా మధ్య ఉద్రిక్తత మళ్లీ పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకా ట్రంప్‌ను చంపేందుకు ఇరాన్, ఇరాక్ కలిసి పన్నిన కుట్ర బయటపడింది. ఈ ఘటనలో ఇవాంకాను చంపేందుకు ప్రయత్నించిన తీవ్రవాదిని అమెరికా దళాలు అరెస్టు చేశాయి. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇరాన్‌లోని సైనిక సంస్థ ఐఆర్‌జీసీ (ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ కార్ప్స్) ఒక ఇరాక్ వ్యక్తికి శిక్షణ ఇచ్చింది. ఇవాంకా ట్రంప్‌ను చంపాలని లక్ష్యంగా ఎంచుకుంది. 2020లో అప్పటి ఇరాన్ కమాండర్ క్వాసెమ్ సోలేమనిని చంపినందుకు ప్రతిగా ట్రంప్ కూతురు ఇవాంకాను చంపేందుకు ఒక ఉగ్రవాదికి శిక్షణ ఇచ్చింది. అతడి పేరు మొహమ్మద్ బాకర్ సాద్ దావూద్ అల్ సాది (35). మొహమ్మద్‌ను టర్కీలో ఈ నెల 15న అరెస్టు చేశారు. అనంతరం అతడిని అమెరికాకు అప్పగించారు. ఈ సందర్భంగా అతడిని విచారించగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. నిందితుడు మొహమ్మద్ బాకర్.. ఐఆర్‌జీసీ కమాండర్ సొలేమనిని గురువుగా భావించేవాడు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెరికా జరిపిన డ్రోన్ దాడిలో అతడు మరణించాడు. దీంతో సొలేమనిని చంపినందుకు బదులు తీర్చుకోవాలని మొహమ్మద్ బాకర్ భావించాడు. దీనికి ట్రంప్ కూతురును చంపాలనుకున్నాడు. ఇక, అతడిని అమెరికా అధికారులు ప్రశ్నించగా.. ఫ్లోరిడాలోని ఇవాంకా ఇంటికి సంబంధించిన బ్లూప్రింట్ లభించింది. గతంలో తన సోషల్ మీడియాలో కూడా మొహమ్మద్ బాకర్ ఈ బ్లూప్రింట్ వివరాల్ని షేర్ చేశాడు. ట్రంప్ ఇంటిని పేల్చేయాలని కూడా అతడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. నిందితుడిపై ఇంకా విచారణ కొనసాగుతోంది.

# 'లీకు' చెప్పిన నిజం



పాకిస్థాన్ ప్రధానమంత్రి పదవినుంచి ఇమ్రాన్‌ఖాన్ తొలగింపు వెనుక అమెరికా హస్తం ఉన్నదంటున్న ఇటీవలి రహస్య దౌత్య సమాచారం, ఆయన గతంలో చేసిన ఆరోపణలకు మరింత విలువనూ, బలాన్నీ సమకూర్చింది. అమెరికా ఆదేశాలమేరకు పాకిస్థాన్ రాజకీయపార్టీలూ, సైన్యమూ, మిగతా కీలక వ్యవస్థలు ఇమ్రాన్‌కు వ్యతిరేకంగా పనిచేశాయన్నది మరోమారు స్పష్టమైంది. పాత్రికేయుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఇన్వెస్టిగేటివ్ పత్రిక డ్రాప్‌సైట్‌లో ఈ తెరవెనుక కుట్రను ప్రపంచానికి తెలియచెప్పే రహస్య దౌత్య పత్రం ప్రత్యక్షం కావడంతో అటు అమెరికా, ఇటు పాకిస్థాన్ ప్రభుత్వాలు ఆత్మరక్షణలో పడిపోయాయి. ప్రభుత్వాలను మార్చడం పాకిస్థాన్ ప్రజలకు సంబంధించిన వ్యవహారం, మాకు దానితో ఏమి సంబంధమని త్రోసిపుచ్చిన అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఈ కథనం మీద అంతకుమించి మాట్లాడకుండా ఒక నామమాత్రపు ఖండనతో సరిపుచ్చారు. లీకైన ఆ దౌత్యపత్రంలో ఉన్న సమాచారం అబద్ధమనో, ఆ పత్రమే నకిలీదనో, ఇదంతా కుట్రపూరితమనో కాస్తంత గట్టిగా అనివుంటే ఈ ఖండనకు కాస్తంత విలువ వచ్చివుండేది. అలా గనుక అంటే, సదరు సంస్థ ఈ అంశాన్ని ఇక్కడితో సరిపెట్టదన్న అనుమానం కూడా అమెరికా అధికారులకు ఉన్నదేమో మరి.లీకైన ఆ దౌత్యపత్రం ప్రకారం, అమెరికాలోని పాక్ రాయబారి మజీద్‌ఖాన్, అమెరికా అసిస్టెంట్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ డోనాల్డ్ లూ మధ్య జరిగిన ఓ సంభాషణ ఇమ్రాన్ భవిష్యత్తును నిర్ణయించింది. 2022 ఏప్రిల్‌లో ఇమ్రాన్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ఇదే పునాది. ఫిబ్రవరి 24న ఇమ్రాన్‌ఖాన్ మాస్కోలో కాలూనారు. అదే రోజు ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఆరంభమైంది.దీనిని ఖండించాల్సింది పోయి, పుతిన్‌తో ఇమ్రాన్‌ఖాన్ చేయి కలపడం తనకు అత్యంత అవమానకరమైన చర్యగా, ధిక్కారంగా అమెరికా భావించింది. ఆ తరువాత మార్చి 7న జరిగిన భేటీలో పాకిస్థాన్ చేసిన పాపాలన్నీ ఇమ్రాన్‌ను పదవీచ్యుతుడిని చేయడంతో కొట్టుకుపోతాయని డోనాల్డ్ లూ తీవ్ర హెచ్చరికతో కూడిన హామీ ఇచ్చి, ఇమ్రాన్ జైల్లో ఉంటేనే ఇరుదేశాల సంబంధాలు బలపడతాయని స్పష్టంచేశారు. సరిగ్గా మరో ముప్పై మూడురోజుల్లో అమెరికా ఆదేశాలు అమలై ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోయింది. మరుసటి రోజు షాబాజ్ షరీఫ్ ప్రధాని అయ్యారు, మరో ఆర్నెల్లకు ఆసీమ్ మునీర్ కొత్త ఆర్మీచీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత సమస్త వ్యవస్థలూ ఇమ్రాన్‌మీద కత్తికట్టాయి.

## పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు



శ్రామికవర్గ మహిళా విముక్తే లక్ష్యంగా స్త్రీపురుష సమానత్వం కోసం పనిచేస్తున్నది ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ). ఈ సంఘం పుట్టుక, పెరుగుదల యాదృచ్ఛికంగా జరుగలేదు. ఐదు దశాబ్దాల...శ్రామికవర్గ మహిళా విముక్తే లక్ష్యంగా స్త్రీపురుష సమానత్వం కోసం పనిచేస్తున్నది ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ). ఈ సంఘం పుట్టుక, పెరుగుదల యాదృచ్ఛికంగా జరుగలేదు. ఐదు దశాబ్దాల క్రితమే పీవోడబ్ల్యూ హైదరాబాద్‌లో పురుడుపోసుకుంది. 1970 దశకానికి ముందు కొంత కృషి జరిగినా, 1974లో ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యుదయ మహిళా సంఘంగా పీవోడబ్ల్యూ ప్రస్థానం మొదలైంది. ఆనాటి నుంచి మెట్టుమెట్టుగా ఎదిగి పునాదివర్ణ మహిళలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేపట్టి దేశవ్యాప్త గుర్తింపు పొందింది. పీవోడబ్ల్యూ ప్రయాణం పూలబాటలా సాగలేదు. 1976లో విధించిన అత్యవసర పరిస్థితి చీకటి కాలంలో ఎన్‌కౌంటర్లు, జైళ్ళు, నిర్బంధం, అణచివేతలను ఎదుర్కొన్నది. భూస్వాముల, గుండాల దాడులకు గురయ్యింది. రాజ్యహింసను భరించింది. ఈ క్రమంలో చింతాలక్ష్మి, సుశేనా, శాంతక్క, రాధ లాంటి అనేక మంది వీరవనితలను సంఘం కోల్పోయింది. మహత్తర తెలంగాణ, వీరోచిత శ్రీకాకుళ సాయుధ పోరాటాన్ని, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని తన గమ్యాన్ని సాధించడానికి పట్టుదలగా కృషి చేస్తున్నది. నాటి నుంచి నేటి వరకు పోరాటాలే ప్రాణంగా, ఉద్యమాలే ఊపిరిగా ఉద్యమాల కర్తవ్యాలను తన భుజస్కంధాలపై వేసుకొని రాష్ట్రంలో పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పీవోడబ్ల్యూ 12 జిల్లాల్లో బలమైన నిర్మాణం, సంబంధాలు కలిగివుంది. నేటి స్త్రీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమబాటను ఎంచుకొంది. స్త్రీలకు ఉపాధి భద్రత, ఆహార భద్రత, నివాస హక్కులు, భూమిహక్కులు కావాలని పీవోడబ్ల్యూ పోరాడుతోంది. రేషన్ కార్డులు, ఫించన్లు లాంటి సంక్షేమ పథకాలు అమలయ్యేలా పోరాడింది. కుటుంబాలను గుల్లచేసే మద్యాన్ని నిషేధించాలని ఉద్యమించింది. స్త్రీలపై నిత్యం జరిగే లైంగిక వేధింపులకు, గృహహింసకు వ్యతిరేకంగా పోరాడింది. సమాన పనికి సమాన వేతనం కావాలని ఉద్యమిస్తోంది. విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర సంక్షేమ పథకాల అమలు కోసం, ప్రత్యేక కేటాయింపుల కోసం పీవోడబ్ల్యూ నిరంతరం పోరాడుతోంది. ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకమౌతున్న వేళ ఆదివాసీ హక్కుల కోసం పోరాడింది. విజయవాడలో బుడమేరు పొంగి కనీవినీ ఎరుగని రీతిలో వరదలు వెల్లువెత్తినపుడు పీవోడబ్ల్యూ రాష్ట్రవ్యాప్తంగా విరాళాలు సేకరించి, రాజరాజేశ్వరీపేట, సింగ్‌నగర్, సుందరయ్యనగర్, కండ్రిక, భవానిపురం పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణీ చేసింది.

## రైతు భాగస్వామ్యం లేని 'ఈనామ్'

దేశవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో 2016లో కేంద్ర ప్రభుత్వం జాతీయ వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభించింది...దేశవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో 2016లో కేంద్ర ప్రభుత్వం జాతీయ వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభించింది. భౌతిక మార్కెట్లను ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించి, రైతులకు దేశవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో నేరుగా వ్యాపారం చేసే అవకాశాన్ని కల్పించడం దీని ప్రధాన లక్ష్యం. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలులోను, అమ్మకాలలోను పారదర్శకత తీసుకురావడం కోసం, రైతులకు మెరుగైన ధరలు అందించే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం దీన్ని ప్రారంభించింది. ఈ వేదిక వల్ల రైతులకు ధర నిర్ణయంలో పారదర్శకత ఉంటుంది. ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా పోటీ ధరలు దొరుకుతాయి. దేశవ్యాప్తంగా మార్కెట్ యాక్సెస్, బ్యాంక్ ఖాతాల్లో నేరుగా చెల్లింపులు వంటి సదుపాయాలు ఉంటాయి. కేంద్రం ప్రతి మార్కెట్‌కి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.75 లక్షల వరకు సహాయం చేస్తున్నది. నాణ్యత పరీక్షకు ల్యాబ్‌లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, కంప్యూటర్లు, గ్రేడింగ్, ప్యాకేజింగ్ యూనిట్ల ఏర్పాటును చేపట్టింది. అయితే దేశవ్యాప్తంగా ఈ ఈనామ్ విజయగాథలో తెలంగాణ పేరు మాత్రం ప్రముఖంగా లేదు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 197 నియంత్రిత వ్యవసాయ మార్కెట్లలో కేవలం 57 మాత్రమే ఈనామ్‌తో అనుసంధానమయ్యాయి. ఇది కేవలం 28.93శాతం మాత్రమే. డిజిటల్ మార్కెట్ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇంకా సమగ్రంగా విస్తరించలేదని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. జిల్లాల వారీగా కూడా తీవ్ర అసమానతలు ఉన్నాయి. హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 100శాతం మార్కెట్లు ఈనామ్‌లో చేరగా, వరంగల్, మహబూబాబాద్, వనపర్తి జిల్లాల్లో 6075శాతం వరకు పురోగతి ఉంది. మరికొన్ని జిల్లాల్లో ఇది 2040శాతానికి పరిమితమైంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ అమలు ప్రారంభం కాలేదు. రైతుల భాగస్వామ్యం కూడా ఆశించిన స్థాయిలో లేదు. రాష్ట్రంలో సుమారు 65 లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ, కేవలం 18.23 లక్షల మంది మాత్రమే ఈనామ్‌లో నమోదు అయ్యారు. అదేవిధంగా 6,371 మంది ట్రేడర్లు, 5,161 కమిషన్ ఏజెంట్లు, 137 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మాత్రమే ఇందులో భాగమయ్యారు. దీన్నిబట్టి డిజిటల్ వ్యవసాయ మార్కెటింగ్‌లో ఇంకా పెద్ద విభాగం రైతులు బాగస్థులు కాలేదని అర్థమవుతూంది. వ్యాపార పరంగా చూస్తే తెలంగాణలో ఈనామ్ ద్వారా రూ.30,164 కోట్ల విలువ గల 79.65లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యం నమోదైంది. ఇందులో పంటల వారీగా వరి 39.62శాతం వాల్యూమ్‌తో ఆధిపత్యం చాటుకుంది. మొక్కజొన్న 12.82శాతం, పసుపు 11.14శాతం, పత్తి 8.42శాతం, మిరప 5.16శాతం, ఎర్రశెనగ 4.33శాతం వాటాను కలిగి ఉన్నాయి. అయితే ఆదాయపరంగా పసుపు, మిరప, పత్తి పంటలు ఎక్కువ విలువను అందించాయి. ఇది పరిమాణం కంటే విలువ ఆధారిత పంటల ప్రాధాన్యత పెరుగుతోందని సూచిస్తోంది.

# కాలంతో మారకపోతే కనుమరుగే

మే 23 పల్లె వెలుగు

ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్లను తొలగించి, బెంగాల్‌లో అధికారం చేపట్టి, పోల్ మేనేజ్‌మెంట్ తమకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు అనే విధంగా చెప్పుకొంటున్నది. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత వరుసగా లోక్‌సభ, వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయాలు సాధిస్తూ వస్తున్నది. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో కూటమి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నది. బీజేపీ విజయాల వెనుక దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం కీలక పాత్ర పోషిస్తున్నాయనే విమర్శలు నెలకొన్నాయి. ముందుగా ప్రతిపక్ష పార్టీల నేతలపై ఐటీ, ఈడీ, సీబీఐని ప్రయోగించడం.. వారిని బీజేపీలో చేర్చుకోవడం అధికారం చేపట్టడం వంటి ఉదంతాలను చూశాం. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుంటూ అనుకూల ఫలితాలను సాధించడం చూస్తున్నాం. ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్లను తొలగించి, బెంగాల్‌లో అధికారం చేపట్టి, పోల్ మేనేజ్‌మెంట్ తమకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు అనే విధంగా చెప్పుకొంటున్నది. కమలం పార్టీ పరిస్థితి ఇలా ఉంటే కమ్యూనిస్టు పార్టీలది మరో విధమైన పరిస్థితి. సుదీర్ఘమైన పోరాట, రాజకీయ చరిత్ర కలిగిన వామపక్ష పార్టీలు కనుమరుగవుతున్నాయి. దాదాపు ఒక శతాబ్దం క్రితం 1925లో దేశంలో ఆవిర్భవించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) దేశంలో రోజురోజుకు విస్తరించడంతో తమ అనుబంధ సంస్థ అయిన బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ తన ప్రాభావాన్ని, ప్రాబల్యాన్ని కోల్పోతున్నది. ఇక లోతుగా విశ్లేషిస్తే 1917లో రష్యా విప్లవం, 1949 చైనా విప్లవం అప్పటి వలస విముక్తి దేశాలకు, నవ స్వాతంత్ర్య దేశాలపై పెను ప్రభావం చూపాయి. మన దేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక రాజకీయ పార్టీగా కాకుండా, ఒక సామాజిక



చలనంగా, వర్గ పోరాటంగా, జీవన విధానంగా పుట్టింది. స్వాతంత్ర్య పోరాటంలో, తదుపరి తెలంగాణ సాయుధ పోరాటంలో, భూసంస్కరణలు అమలు చేయడానికి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షణకు కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడే పార్టీగా కమ్యూనిస్ట్ ఉద్యమం దేశంలో దాదాపు అరవై శాతం జనాభాపై మంచి ప్రభావాన్ని చూపింది. అందువల్లనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక కమ్యూనిస్టులు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై, ప్రతిపక్ష పార్టీగా సముచిత పాత్ర పోషించారు. పుచ్చలపల్లి సుందరయ్య ఒక ఉదాహరణ. దేశ మొదటి సార్వత్రిక ఎన్నికల్లో జవహర్‌లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీతో నల్లగొండ నుంచి కమ్యూనిస్ట్ నాయకుడు రావి నారాయణరెడ్డి గెలుపొందారు. అంటే అప్పట్లో కమ్యూనిస్టులంటే ప్రజల్లో ఎంత గౌరవం, అభిమానం ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 1957లోనే ప్రపంచంలోనే ప్రజాస్వామ్య పద్ధతిలో కేరళంలో ఈఎంఎస్ నముద్రిపాద్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) అధికారంలోకి వచ్చింది. అయితే తదుపరి కేంద్ర ప్రభుత్వం కుయుక్తులతో ఆ ప్రభుత్వాన్ని కూలదోసింది. ఆ తర్వాత సైద్ధాంతిక విభేదాలతో సీపీఐ రెండుగా చీలిపోయింది. కొత్తగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్)-సీపీఎం ఏర్పాటైంది. ప్రస్తుతం సీపీఐ, సీపీఎం రెండు పార్టీలు కొనసాగుతున్నాయి. సీపీఎం తన విశిష్టమైన నాయకత్వం, ఉద్యమాలు, పోరాటాలు, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఉన్న క్యాడెర్, విద్యార్థి, కార్మిక, కర్షక సంఘాల పోరాటాలు, సహకారంతో దాదాపు 50 ఏండ్లపాటు మూడు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడిపించింది. బెంగాల్‌లో 1977 నుంచి 2011 వరకు, త్రిపురలో 1993 నుంచి 2018 వరకు, దఫదఫాలుగా కేరళంలో 2026 మే వరకు అధికారంలో ఉన్నది. ప్రస్తుతం కమ్యూనిస్ట్ పార్టీలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేవు. ఈ రాజకీయ పరిణామాలు పేద, మధ్య తరగతి ప్రజలు, కార్మిక, కర్షక వర్గాలకు అభ్యుదయ, ప్రజాస్వామ్యవాదులకు తీవ్ర నిరాశ కలిగిస్తున్నది. 2004 నుంచి 2014 వరకు కేంద్రంలో, జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాయి. ఒక దశలో జ్యోతిబసు ప్రధాన మంత్రిగా ఉండాలనే స్థాయిలో గుర్తింపు పొందిన వామపక్షాలు (సీపీఎం) నేడు తమ ప్రాబల్యాన్ని కోల్పోయాయి. రాజకీయ పరిణామాలను కమ్యూనిస్ట్ పార్టీలు ఇకనైనా విశ్లేషణ, సమీక్ష చేసుకోవాలి. కొంతమంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయాల ప్రకారం కొన్ని చారిత్రక తప్పిదాలు, కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలు, సిద్ధాంతం-ఆచరణ మధ్య వ్యత్యాసం, సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రజల్లో వినిమయ సంస్కృతి పెరగడం, మధ్యతరగతి ఆకాంక్షలు, యువత అభీష్టాలు అంచనా వేయడంలో లోపం, ప్రపంచీకరణ ప్రభావం, నాయకత్వ లేమి, తగ్గిన ఉద్యమాలు, సోషల్ సైన్సెస్ ప్రాధాన్యత తగ్గడం, డబ్బులు సంపాదించడం, ఖర్చు పెట్టడం తప్ప ప్రజల్లో ఉద్యమాల పట్ల ఆసక్తి లేకపోవడం ముఖ్యంగా తన సైద్ధాంతిక శత్రువును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగిన వ్యూహాలు, ప్రణాళికలను రచించకపోవటం తదితర కారణాల వల్ల వామపక్షాలు ఢీలా పడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో ఓటమితో ఫలానా పార్టీ పని పూర్తిగా అయిపోయింది అని చెప్పడం కుదరదు. ఓటమి తాత్కాలికం-ఆశయం శాశ్వతం అనే భావనతో ముందుకు సాగాలి. దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా భవిష్యత్తులో ఎర్రజెండాలు రెపరెపలాడాలి.

# మన పొదుపు పోతోంది -చమురు వాడకం తగ్గించాలి

'మే 23 పల్లె వెలుగు

గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం. సూపర్ బజార్లకు వెళ్లిన వాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. తెలంగాణలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడానికి హమాలీలు లభించడం లేదు. గతంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి హమాలీ పనులు చేసే వాళ్లు వచ్చేవారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి గొప్పగా చెబుతోంది. ఉపాధి లభించనప్పుడే కదా ఉపాధికి హామీ ఉండాలి? పని ఉన్నా చేయడానికి మనుషులే దొరకనప్పుడు ఉపాధికి హామీ ఏమిటి. ఒకప్పుడు ప్రపంచ దేశాల పరిణామాలతో సంబంధం లేకుండా తలెత్తుకొని జీవించిన దేశం మనది. ఒకవైపు



అభివృద్ధి చెందామని చెబుతూనే మరో వైపు అంతులేని సంక్షేమ పథకాలు దేనికి? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది అవసరం. 'గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు తమ వాహన శ్రేణుల సంఖ్యను తగ్గించుకున్నారు. పొదుపు వైపు ప్రజలను మళ్లించడానికి ఇటువంటి చర్యలు ఉపయోగపడవచ్చునుగానీ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించగలవా? దేశ స్వావలంబన ఎండమావిగానే మిగిలిపోతుందా? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించదు. భారతీయుల డీఎన్ఏలో పొదుపు అంతర్భాగంగా ఉండేది. పొదుపు చేసుకోవడంతోపాటు కష్టపడి పనిచేయడం భారతీయుల లక్షణం. ఈ రెండు లక్షణాలే మన బలం కూడా! ప్రపంచీకరణ పుణ్యమా అని ఇప్పుడు వీటికి మనం దూరమయ్యాం. కేంద్ర, రాష్ట్రాల పాలకులు పోటీ పడి మరీ ప్రజలను వినిమయతత్వంలోకి నెట్టారు. దీంతో అప్పుచేసి పప్పు కూడు తినడానికి ప్రజలు అలవాటుపడ్డారు. తోటి వాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకునేలా చేశారు. ఫలితంగా ఇప్పుడు మళ్లీ పొదుపు చేయండి మహాప్రభో అని ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. అప్పు చేయడాన్ని అవమానంగా భావించిన ప్రజలకు... అప్పు చేయడం నిత్యావసరంగా మార్చిన ఘనత రాజకీయ పార్టీలది కాదా? కన్స్యూమరిజంను ఫ్యాషన్‌గా మార్చింది ఎవరు?సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు, మితిమీరిన వినిమయతత్వంతో ప్రజలు అప్పులపాలు అవడానికి పాలకులు కారణం కాదా? కూలీనాలీ చేసుకునే వారి చేతిలో కూడా రెండేసి సెల్‌ఫోన్లు అవసరమా? ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? జీవన ప్రమాణాలు పెరగడమంటే అప్పు చేసి పప్పు కూడు తినడమా? నిజంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే సంక్షేమ పథకాల అవసరమేమిటి? ఉత్పాదక వ్యయం నుంచి అనుత్పాదక వ్యయంవైపు దేశంతో పాటు ప్రజలూ మళ్లడం వికాసం అవుతుందా? నిజంగా దేశం అభివృద్ధి చెంది ఉంటే మన రూపాయి విలువ నానాటికీ ఎందుకు పతనమవుతోంది? ఎగుమతులు పెంచుకోకుండా విచ్చలవిడిగా దిగుమతులను ప్రోత్సహించడం ఏమిటి ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా రేపటి గురించి ఆలోచించకుండా అప్పులు చేయడం ఏమిటి? నిజమైన ధనవంతుడు ఎవరు అంటే అప్పులేని వాడని ఒకప్పుడు చెప్పుకొనేవారు. ఇప్పుడు ఎంత ఎక్కువ అప్పు చేస్తే అంత గొప్ప అన్న భావనను వ్యాపింపజేశారు. ప్రభుత్వాలు కూడా లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఏమిటో తెలియదు. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ ఏమిటి? బడా పారిశ్రామికవేత్తలు అప్పులు చేస్తూ ఎగవేస్తుండగా సామాన్య ప్రజలు మాత్రం అప్పుల నుంచి పాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ ఏమిటి? బడా పారిశ్రామికవేత్తలు అప్పులు చేస్తూ ఎగవేస్తుండగా సామాన్య ప్రజలు బయటపడేందుకు అప్పు మీద అప్పు చేసుకుంటూ పోతున్నారు.మన దేశానికి మానవ వనరులే అతి పెద్ద ఆస్తి అని గర్వంగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం. మన దేశానికి అసలైన ప్రమాదం పనులు చేయడానికి మనుషులు దొరకని పరిస్థితుల వల్ల ఏర్పడనుంది. పొదుపు... అదుపు. ప్రధానమంత్రి చెబుతున్న పొదుపు విషయానికి వద్దాం! బంగారం కొనుగోళ్లు ఒకప్పుడు తక్కువగా ఉండేవి. మహిళలు పొదుపు చేయడం ద్వారా దాచుకున్న డబ్బుతో బంగారం కొనుక్కొనేవారు.

# ఢిల్లీ పాలనలో ఆప్ చెరగని ముద్ర

మే 23 పల్లె వెలుగు



ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలోకి ఫిరాయించడం మూడు రకాల ప్రతిస్పందనలను పురిగొల్పింది. మొదటిది ఫిరాయింపుదారులపై ఏహ్యత. వారు సిగ్గూ శరమూ లేని...ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలోకి ఫిరాయించడం మూడు రకాల ప్రతిస్పందనలను పురిగొల్పింది. మొదటిది ఫిరాయింపుదారులపై ఏహ్యత. వారు సిగ్గూ శరమూ లేని అవకాశవాదులు అనే ఈసడింపు బాగా వ్యక్తమయింది. రెండోది ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను తప్పుపట్టడం. పార్టీలో సర్వాధినేతగా వెలిగిపోయేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే వ్యక్తిపూజను ప్రోత్సహిస్తున్నారని, తత్కారణంగా సమర్థులైన పలువురు నాయకులు ఆప్ నుంచి వెళ్లిపోవలసి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తాయి. మూడోది వివేచనాపరులైన హిందుత్వ వ్యతిరేకులు ఎవరూ అసలు ఆప్‌కు ఓటు వేయరనే అనే వాదనను ముందుకు తీసుకువచ్చింది. ఆప్ ఆవిర్భావానికి దారితీసిన అవినీతి నిర్మూలనా ఉద్యమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతుతోనే జరిగినందున ఆప్‌ను సమర్థించడమేమిటని ఆ వాదన చేస్తున్నవారు ప్రశ్నిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ పదే పదే తానూ హిందూ మతస్థుడినేనని బహిరంగంగా చాటుకోవడాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. మత వివక్షకు వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్‌బాగ్‌లో రోజుల తరబడి శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలకు.. కేజ్రీవాల్ సంఘీభావం తెలుపకపోవడాన్ని కూడా పలువురు ఆక్షేపించారు. ఈ విమర్శలు అన్నిటిలోనూ సమంజసత్వమున్నది, సందేహం లేదు. నైతిక విశ్వాసాలు, భావజాల నిబద్ధతతో కాకుండా ఆర్థిక ప్రలోభాలు, అవినీతి ఆరోపణలపై సంభావ్య దర్యాప్తులకు భయపడే ఈ ఫిరాయింపులు జరిగాయనేది స్పష్టం. ఆప్ విపత్కర పరిస్థితి ఈ వ్యాస రచయితకు ఒక విధమైన విచారాన్ని కలిగిస్తోంది. ఆలోచనాత్మకమైన విచారమది. ఆప్ తన పదమూడు సంవత్సరాలకు పైగా అస్తిత్వంలో భారత ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢం చేసే మేలు పనులు కొన్ని చేసింది. ఇది విస్మరించకూడని వాస్తవం. ఆప్‌ను ప్రశంసించేందుకు మరొక ప్రముఖ కారణం కూడా ఉన్నది. ఢిల్లీలో అధికారంలో ఉండగా పాలనా వ్యవహారాలలో ఆ పార్టీ ప్రభుత్వం అమలుపరచిన సంస్కరణలు. పాఠశాల విద్యలో ఆ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నేను ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. 2015లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాల విద్యారంగానికి నిధుల కేటాయింపును ఇతోధికంగా పెంచింది. ప్రభుత్వ పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరిచేందుకు పూనుకుంది. కొత్త పాఠశాలల నేర్పాటు చేసింది. ఉన్న పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించింది. తరగతి గదుల్లో బోధనా సదుపాయాలను నవీకరణ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహేతుకంగా మరిన్ని అధికారాలు కల్పించింది. వారు తమ విచక్షణ ప్రకారం వినియోగించేందుకు నిధులు సమకూర్చింది. విద్యాశాఖ అధికారులపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటును ప్రధానోపాధ్యాయులకు కల్పించింది. ప్రభుత్వ పాఠశాలలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తిని సమకూర్చడంతో పాటు అభ్యసన ఫలితాలు బాగా మెరుగుపడేలా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడమే ఆప్ ప్రభుత్వ విద్యా సంస్కరణల లక్ష్యం. 'బాల బాలికలందరికీ పఠనం, లేఖనం, అంకగణితంలో గట్టి పునాదులు నిర్మించడమే లక్ష్యంగా బోధనా కార్యక్రమాలను రూపొందించారని' యామినీ అయ్యర్ తన పరిశోధనా గ్రంథంలో రాశారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు బాలల అభ్యసన స్థాయిని బట్టి తరగతులను మూడు విధాలుగా పునర్వ్యవస్థీకరించారు. కొత్తగా రూపొందించిన బోధనా కార్యక్రమాలను అమలుపరిచేందుకు మెంటార్ టీచర్లు అనే కొత్త ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఎంపిక చేసి నియమించారు. వేసవి సెలవుల్లో బాలలకు పుస్తక పఠన మేళాలు నిర్వహించారు. కొత్త పాఠ్య పుస్తకాలను రూపొందించారు. జీవిత సత్యాలను బోధించే కథల ఆధారిత 'హ్యాపీనెస్ కరిక్యులమ్'ను రూపొందించి అమలుపరిచారు. ఈ పాఠాలపై విద్యార్థుల సామూహిక చర్చలను ప్రోత్సహించారు. ఆప్ అధికారంలోకి వచ్చిననాటికి ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోయి ఉందని, అయినా దానిని కొత్త దిశలో మెరుగ్గా ముందుకు నడిపించడంలో ఆప్ సర్కార్ సఫలమైందని యామిని ప్రశంసించారు. ఈ సంస్కరణల సాఫల్యానికి ప్రధాన కారకుడు విద్యామంత్రి మనీష్ సిసోడియా. విద్యారంగంపై సిసోడియా దృక్పథంలో నాలుగు విశిష్ట గుణాలు ఉన్నాయని ఆయనతో కలిసి పనిచేసిన విద్యావేత్త ఒకరు నాకు చెప్పారు. వాటిలో మొదటిది ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం; బోధనా వృత్తి ప్రాముఖ్యత, పవిత్రత పట్ల సంపూర్ణ అవగాహన. రెండోది పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య ప్రగాఢ సంబంధాలను పెంపొందించేందుకు సిసోడియా ఇచ్చిన అగ్ర ప్రాధాన్యం. మూడోది బాలల అభ్యసనంపై దృష్టిని కేంద్రీకరించాలని పాఠశాలలను ప్రేరేపించడం. చదువులో వెనుకబడినవారికి అవకాశాలు కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు పదే పదే చెప్పేవారు. నాల్గవది పాఠ్య ప్రణాళికలను, సమస్త విద్యా బోధన ప్రక్రియను మానవతా దృక్కోణంలో రూపొందించేందుకు సిసోడియా నిరంతర కృషి. విద్య పట్ల ఆయన దృక్పథం ప్రజా కేంద్రితమైనది. పాఠశాల వ్యవస్థతో ప్రమేయమున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బాలల శ్రేయస్సుకు అగ్ర ప్రాధాన్యమిచ్చేది. సిసోడియాలోని మరొక విలక్షణతను కూడా నేను ప్రస్తావించదలుచుకున్నాను. అది: వినయశీల ఉత్సుకత. విద్వజ్జులు, విద్యారంగంలో కృషి చేస్తున్న ఎన్జీఓలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, పరిస్థితులను మెరుగుపరిచేందుకు వారి సలహాలు తీసుకుని పాటించడమనేది మన రాజకీయవేత్తలలో చాలా అరుదు. ఇటువంటి విశిష్ట గుణం సిసోడియాలో ఉన్నది. ఆయన అందరికీ అందుబాటులో ఉంటారు. ఎటువంటి భేషజాలకు పోకుండా ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా వింటారు. తగిన రీతిలో నిర్ణయాలు తీసుకుంటారు. సిసోడియా క్రమబద్ధంగా పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించేవారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే విద్యా వ్యాసంగాలపై అభిరుచి ఉండి, విద్యారంగ పరిస్థితులను మెరుగుపరచడంపై నిబద్ధత ఉన్న అధికారుల బృందం నొకదాన్ని ఆయన సమీకరించారు. దురదృష్టవశాత్తు 2020 తరువాత ఈ విద్యా సంస్కరణల పురోగతి కుంటుపడింది. కోవిడ్ ఉపద్రవం ఇందుకొక పాక్షిక కారణం కాగా, ఆ ఏడాది ఆప్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు మళ్లీ అధికారం అప్పగించడంతో ఆ సర్కార్‌పై కేంద్రం వ్యతిరేకత మరింత తీవ్రమయింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో విద్యామంత్రితో కలిసి ప్రశస్త కృషిచేసిన పీడబ్ల్యూడీ మంత్రి సత్యేంద్ర జైన్‌ను 2022లో అరెస్ట్ చేశారు. 2023లో సిసోడియా సైతం జైలుకు వెళ్లారు; 2024లో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నే అరెస్ట్ చేసి జైలులో నిర్బంధించారు. ఆప్ పట్ల కేంద్ర ప్రభుత్వ రాజకీయ శత్రుత్వం, కక్షసాధింపు వైఖరి కారణంగానే ఈ పరిణామాలు సంభవించాయి. ఫలితంగా, భ్రష్టుపట్టిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను మౌలికంగా మెరుగుపరిచేందుకు ఆప్ సర్కార్ చేపట్టిన దార్శనిక విద్యా సంస్కరణలు మందగించాయి.

# మణిపూర్ పాపాల భైరవులు



గత పక్షం రోజులుగా వార్తా జగత్తులో రెండు అంశాలకు ఎనలేని ప్రాధాన్యం లభిస్తోంది. ఒకటి ప్రపంచ కప్ క్రికెట్; రెండు హమాస్ భీకర దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయిల్ పాల్పడుతున్న అమానుషాలు. మొదటిదానికి ఆనందపడుతూ రెండో దానికి బాధపడుతూ కొనసాగుతున్న విషాదం నొకదాన్ని మనం మరచిపోయాము. మణిపూర్‌లో ఆరు నెలల క్రితం ప్రారంభమైన జాతుల ఘర్షణ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అక్కడ జాతుల సంక్షోభం ప్రజ్వరిల్లిన కొద్ది వారాల అనంతరం ఇదే కాలమ్‌లో నేను దాని గురించి రాశాను. ఆ ఈశాన్య భారత రాష్ట్రంలో పరిస్థితి తీవ్రతను మనం గుర్తించాలని నేను వ్యాఖ్యానించాను. నా వ్యాఖ్యపై ఒక పరిశీలకుడు ఇలా ప్రతిస్పందించాడు: 'బీజేపీతో సమస్యేమిటంటే మణిపూర్‌ను ఒక జాతీయ సంక్షోభంగా అది పరిగణించడం లేదు; ఫ్రాన్స్‌లో నిరసనలను ఒక జాతీయ సంక్షోభంగా వారు విశ్వసిస్తున్నారు; పాకిస్థానీ మహిళ ఒకరు ఒక భారతీయుడిని వివాహం చేసుకోవడాన్ని ఒక జాతీయ సంక్షోభంగా భావిస్తున్నారు; బీజేపీ నాయకులు ఎవరూ సందర్శించని ఒక కుగ్రామంలో ముస్లిం యువకుడు ఒకరు ఒక హిందూ యువతిని పెళ్లి చేసుకోవడాన్ని జాతీయ సంక్షోభంగా కలవరపడుతున్నారు; ఒప్పెన్ హైమర్ సినిమా ఒక జాతీయ ఉపద్రవమని ఆందోళన చెందుతున్నారు'.ఇప్పుడు ఏడవ నెలలోకి ప్రవేశించిన మణిపూర్ సంక్షోభంపై మన దృష్టిని మళ్లీ కేంద్రీకరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక చరిత్రకారుడుగా నేను తొలుత మణిపూర్‌పై శ్రద్ధచూపాను. 1949లో ఆ రాష్ట్రం భారత్‌లో ఎలా విలీనమయిందీ, ఆ తరువాత దాని పురోగతి గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. కొన్ని సంవత్సరాల క్రితం మణిపూర్‌ను స్వయంగా సందర్శించిన అనంతరం ఆ రాష్ట్రంపై నా శ్రద్ధాసక్తులు మరింత మిక్కుటమయ్యాయి. మణిపూర్ ప్రాకృతిక శోభలు, మణిపురీల సంగీత, నాట్య సంప్రదాయాలు, మణిపురి మహిళల స్వతంత్ర వ్యక్తిత్వాలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ఆ రాష్ట్రంలోని మూడు ప్రధాన జాతులు అయిన మైటీలు, నాగాలు, కుకీల మధ్య పరస్పర సంబంధాలలోని వాస్తవాలు కూడా నా దృష్టికి వచ్చాయి. ఒక చరిత్రకారుడుగా, ఒక పర్యాటకుడుగా మైటీలు, కుకీల మధ్య ఉద్రిక్తతలు నాకు స్పష్టంగా కనిపించాయి. అయితే ఇప్పుడు ఆ ఉభయ తెగల మధ్య ఎడతెగకుండా సాగుతున్న ఘర్షణల స్థాయి, తీవ్రత మున్నెన్నడూ లేనివి. ఈ కలహాలు అనూహ్యమైనవి కూడా. ఈ ఏడాది మే మాసానికి పూర్వం కుకీలు, మైటీల మధ్య సంపూర్ణ సామరస్య సంబంధాలు ఉన్నాయని, ఇరు వర్గాలు శాంతియుత సహజీవనం చేస్తున్నాయని చెప్పగలిగే పరిస్థితులు కచ్చితంగా లేవు. కుకీలు మతపరంగా క్రైస్తవులు కాగా మైటీలలో అత్యధికులు హిందువులు. కుకీలు ఎక్కువగా కొండ ప్రాంతాలలో నివశిస్తుండగా ఇంఫాల్ లోయలో మైటీలే అత్యధికంగా ఉన్నారు. మైటీ రాజకీయవేత్తలు తమ పట్ల పోషకుల వైఖరితో వ్యవహరించడాన్ని కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కుకీలకు ఎస్‌టీలుగా గుర్తింపు ఉన్నందువల్ల ప్రభుత్వోద్యోగాలలో అత్యధిక శాతాన్ని వారు కైవసం చేసుకుంటున్నారనే ఫిర్యాదును మైటీలు ఎప్పటినుంచో చేస్తున్నారు. జాతుల మధ్య, మతాల మధ్య ఘర్షణలు మనకు కొత్త ఏమీ కాదు. నిజానికి అవి మన స్వతంత్ర భారతదేశ చరిత్రలో నిత్య పరిణామాలుగా ఉంటున్నాయి.

# వైదేశిక నీతిపై బెంగాల్ నీడలు

మే 23 పల్లె వెలుగు



పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఫలితం దేశీయ రాజకీయాలను మలుపు తిప్పడంతో పాటు భారత విదేశాంగ విధానంలోని ఇరుగుపొరుగు కోణాన్ని కూడా గణనీయంగా ప్రభావితం చేయనున్నది. విదేశీ చొరబాటుదారుల ఏరివేత నినాదంతో భారతీయ జనతా పార్టీ ఎట్టకేలకు బెంగాల్‌లో అధికారాన్ని కైవసం చేసుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉన్నది. పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత రాష్ట్రాలకు బంగ్లాదేశ్‌తో భౌగోళిక సామీప్యత ఉన్నది. ఈ రాష్ట్రాలలో విదేశీ చొరబాటుదారులు గణనీయంగా ఉన్నారనేది మొదటి నుంచీ బీజేపీ ఆరోపణ. ఈ కారణంగానే మూడు 'డి'లు డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ (గుర్తింపు, తొలగింపు, బహిష్కరించు లేదా వెనక్కి పంపించు) అనేది ఆ రాష్ట్రాలలో బీజేపీ వ్యూహాత్మక రాజకీయ కార్యక్రమంగా ఉన్నది. రాజకీయంగా ప్రతికూలురు, ప్రత్యేకించి ముస్లింలను లక్ష్యంగా చేసుకునే ఈ వ్యూహాత్మక రాజకీయం తొలుత 1980వ దశకంలో అసోంలో ఆరంభమయింది. తాజాగా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఆ వ్యూహం చరిత్రాత్మకంగా సఫలమయింది. విదేశీ చొరబాటుదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించివేయడం అన్ని దేశాలకు పరిపాటి. అమెరికా, గల్ఫ్ రాజ్యాలు నిరంతరం ఈ పని చేస్తుంటాయి. ఇప్పుడు భారత సరిహద్దు రాష్ట్రాలలోని బీజేపీ ప్రభుత్వాలు సైతం ఈ పని చేస్తామంటున్నాయి. జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న ఈ ప్రక్రియ విదేశాంగ విధానంలో ఒక భాగం. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో భారత రాయబారులుగా నియమితులు అయ్యే దౌత్యవేత్తలు భారత విదేశాంగ విధానంలో తలపండిన అనుభవజ్ఞులు అయి ఉండడం కద్దు. ఈ కారణంగా ఢాకా, ఇస్లామాబాద్‌లోని భారత రాయబారులకు ఎనలేని ప్రాధాన్యముంటుంది. ఢాకాలో భారతీయ రాయబారిగా పనిచేయడం అనేది భారతీయ దౌత్యవేత్తల ప్రతిభకు పురస్కారమనే భావన ఉన్నది. ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌లో పనిచేసిన భారతీయ రాయబారులు అందరూ అసాధారణ దౌత్య ధురీణులే. ఢాకాలో కొత్త రాయబారిగా కేంద్ర మాజీ మంత్రి దినేశ్ త్రివేదిని నియమించడంలో కేంద్ర ప్రభుత్వం అనూహ్యమైన, అసాధారణమైన నిర్ణయం తీసుకున్నదని చెప్పవచ్చు. త్రివేది బెంగాల్‌కు చెందిన రాజకీయ నాయకుడు. ఒకప్పుడు మమతా బెనర్జీకి ఆప్తుడు. ఇండియన్ ఫారిన్ సర్వీస్‌కు చెందిన దౌత్యవేత్తలు చేయజాలని పనులను రాయబారులుగా నియమితులయ్యే రాజకీయ నాయకులు సునాయాసంగా చేయగలుగుతారు. తనను నియమించిన పాలకపక్షానికి అనుకూలంగా రాజకీయ కోణం నుంచి ఆలోచించి తదనుగుణంగా వ్యవహరించగలుగుతారు. ఇదిగో ఇందుకే దినేశ్ త్రివేదిని ఢాకాలో రాయబారిగా నియమించారు.

# భారత ప్రస్థానం: జాలువారిన జ్ఞాపకాలు

మే 23 పల్లె వెలుగు



గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది ఞగా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట....గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది ఞగా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట భారతీయుని 75వ జన్మదినోత్సవ సందర్భమిది: ఆ ప్రముఖుడు ప్రజాసేవకుడు, దౌత్యవేత్త, రచయిత, విద్వజ్ఞుడు గోపాల్‌కృష్ణ గాంధీ'. మాతృదేశానికి ఆయన అందించిన సేవలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, సౌహార్దపూర్వకమైన నడవడి గురించి ప్రస్తుతిస్తూ చివరకు ఆయనకు నేను వ్యక్తిగతంగా ఎలా రుణపడి ఉన్నదీ పేర్కొన్నాను. ఆధునిక భారతదేశ చరిత్ర, మహాత్మాగాంధీ గురించి మరెవ్వరి కంటే కూడా ఎక్కువగా ఆయన నాకు బోధించారు'. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మరి మూడు రోజుల్లో గోపాల్ 80వ వసంతంలోకి వెళ్లనున్నారు. ఇప్పుడు ఆయన, తన సొంత జీవన ప్రస్థానంతో సమాంతరంగా సాగిన మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య పురోగతి, తిరోగతిపై ఒక జ్ఞానదాయక గ్రంథాన్ని కానుకగా అందించడం ద్వారా నన్ను (ఇంకా ఎంతో మంది భారతీయులను) మరెంతగానో రుణగ్రస్తుడిని చేసుకున్నారు. తన విస్తృత అధ్యయనం, భారత్ గురించిన ప్రగాఢమైన అవగాహనతో చారిత్రక ఘటనల వృత్తాంతాలతో మేళవించిన వ్యక్తిగత జ్ఞాపకాల విలక్షణ చరిత్ర అది. ఆయన వచనం అద్భుతమైనది. మన ఆలోచనాశీలతను సునిశితం చేసేది, రచయిత స్ఫూర్తిదాయక జీవిత గమనాన్ని, మన రిపబ్లిక్ సమున్నత, సంక్షోభ భరిత ప్రస్థానాన్ని, మునుపెన్నడూ చూడని చాలా అరుదైన ఛాయచిత్రాలతో సహా అక్షరీకరించిన గ్రంథమది. హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ చలనచిత్రాల గురించిన ప్రేమపూర్వకమైన ప్రస్తావనలు ఎన్నో ఉన్నాయి. సాహిత్యం, వైదుష్యం, ప్రజాసేవతో పాటు సినిమాలు సైతం ఆయన జీవితాన్ని ప్రభావదాయకంగా తీర్చిదిద్దాయన్నది స్పష్టం. స్వతంత్ర భారత తొలి సంవత్సరాలను, ప్రత్యేకించి మహాత్ముని చివరి నిరాహార దీక్షలు, ఆయన బలిదానం, నెహ్రూపటేల్ మధ్య విభేదాలు, దేశ హితానికై వారి సమన్వయ కృషి గురించి విశదమైన కథనాలతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కాలక్రమానుసారంగా ప్రతి సంవత్సరం గురించి క్లుప్త, ఉల్లాసకరమైన కథనాలతో కొనసాగి, చివరి దశాబ్దంన్నర కాలం గురించి ఒక ఏకీకృత అధ్యాయంతో ముగుస్తుంది. స్వాతంత్ర్య ఆగమనం, దేశ విభజన తరుణంలో జన్మించిన గోపాల్‌కృష్ణ గాంధీ మన రిపబ్లిక్‌తో పాటు ఎదుగుతూ వచ్చారు. దేశభక్తి ప్రపూరితులైన తల్లిదండ్రులు దేవదాస్ (మహాత్ముని కుమారుడు), లక్ష్మి (రాజాజీ కుమార్తె) ఆయన మేధో పరిణామాన్ని ప్రభావితం చేశారు. తన తోబుట్టువులు తార, రాజ్‌మోహన్, రామచంద్ర గురించి కూడా గోపాల్ అవ్యాజ ప్రేమాదరాలతో రాశారు. ఇంకా వివాదాస్పద ప్రధానమంత్రులు, లోక విఖ్యాతులుకాని ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, ఎంతో మంది ఆసక్తిదాయక ప్రభావశీల వ్యక్తుల గురించిన విశేషాలు కూడా మనకు గోపాల్ గ్రంథం ద్వారా తెలుస్తాయి. గోపాల్ తన మాతామహుడు చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) గురించి సహజంగానే ప్రముఖ ప్రాధాన్యంతో రాశారు. స్వతంత్ర భారతదేశంలో అత్యున్నత పదవిని అధిష్టించిన రాజాజీ, తన రాజకీయ జీవితోన్నతికి బాటలు వేసిన భారత జాతీయ కాంగ్రెస్‌ను విడనాడి 'స్వతంత్ర పార్టీ' అనే ప్రతిపక్షాన్ని వ్యవస్థాపించారు. 'తన జీవితంపై ఏకైక అతి పెద్ద ప్రభావం' తన మాతామహుడేనని గోపాల్ వివరించారు.గోపాల్ పదే పదే ప్రస్తావించిన రెండో వ్యక్తి సాటిలేని సంగీత విదుషీమణి ఎమ్ఎస్ సుబ్బులక్ష్మి. కుటుంబ స్నేహితురాలు అయిన సుబ్బులక్ష్మి సంగీతం, సమున్నత వ్యక్తిత్వం గోపాల్ జీవితంపై ఒక అజరామరమైన ప్రభావం. ఆయనను బాగా ప్రభావితం చేసిన మూడో వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్. ఆయన అన్నిటినీ మించి ఆయన ఆంగ్ల భాషా గరిమ తనను బాగా ప్రభావితం చేశాయని గోపాల్ రాశారు.భారత్‌చైనా సంఘర్షణ కాలంలో తన అభిమాని ఆహ్వానంపై జయప్రకాశ్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఒక ఉపన్యాసం వెలువరించారు. 'స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయవాదం అంటే వలసపాలన నుంచి విముక్తికై పోరాడడం, కోల్పోయిన ఆత్మగౌరవాన్ని పునః సాధించుకోవడం,

# ఏ శక్తి భారత్‌ను ఆపలేదు -రాజ్‌నాథ్ సింగ్

**మే 23 పల్లె వెలుగు**



ఒకప్పుడు ఆయుధాలు దిగుమతి చేసుకునే దశలో ఉన్న ఇండియా రాబోయే 25-30 ఏళ్లలో అతిపెద్ద ఆయుధాల సరఫరాదారుగా నిలవనుందని, దీనిని ఏ శక్తీ అడ్డుకోలేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. షిర్డీ: ఒకప్పుడు ఆయుధాలు దిగుమతి చేసుకునే దశలో ఉన్న ఇండియా రాబోయే 25-30 ఏళ్లలో అతిపెద్ద ఆయుధాల సరఫరాదారుగా నిలవనుందని, దీనిని ఏ శక్తీ అడ్డుకోలేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. షిర్డీలో మందుగుడు సామాగ్రి తయారీ కేంద్రాన్ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్షణ ఉత్పత్తులల్లో ప్రైవేటు రంగం పాత్రను 50 శాతానికి తీసుకు వెళ్లడమే తమ లక్ష్యమని చెప్పారు.వినూత్న ఆవిష్కరణల సమన్వయంతో దేశం కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. 'అందరం కలిసికట్టుగా పనిచేసి భారత్‌ను మందుగుండు సామాగ్రి తయారీ, ఆటోమేషన్ హబ్‌గా రూపొందిద్దాం' అని అన్నారు.


# రైతన్నకు మోదీ సర్కార్ మేలు

**మే 23 పల్లె వెలుగు**



ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధంతో నెలకొన్న చమురు, నౌకాయాన సంక్షోభాలతో అనేక వర్ధమాన దేశాలు అల్లకల్లోలమవుతున్నాయి. మరే దేశం కంటే భారత్ అత్యధికంగా నష్టపోతోంది. అయితే...ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధంతో నెలకొన్న చమురు, నౌకాయాన సంక్షోభాలతో అనేక వర్ధమాన దేశాలు అల్లకల్లోలమవుతున్నాయి. మరే దేశం కంటే భారత్ అత్యధికంగా నష్టపోతోంది. అయితే ఈ యుద్ధం అనంతర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత్ ఇప్పటినుంచే సమాయత్తమవుతోంది. దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టి సారించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అసాధారణ దార్శనికతను చూపుతోంది.పశ్చిమాసియాలో యుద్ధం మూలంగా భారత్ నుంచి బ్రెజిల్ వరకు, నైజీరియా నుంచి ఆస్ట్రేలియా దాకా అనేక దేశాలలో వ్యవసాయ సంక్షోభం ఉత్పన్నమవుతోంది. ఇరాన్ యుద్ధం ఇదే విధంగా కొనసాగితే ప్రపంచవ్యాప్తంగా పంట మార్పిడి సాగు అనివార్యమవగలదని ప్రపంచ ఆహార సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఆహార ధరలు పెరిగి ద్రవ్యోల్బణం హెచ్చుతోందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గడ్డు కాలంలో భారత్ పరిస్థితి పలు ఇతర దేశాలతో పోల్చిచూస్తే మెరుగ్గా ఉన్నదనడంలో సందేహం లేదు. ఇరాన్ యుద్ధ తక్షణ సవాళ్లకు దీటుగా ప్రతిస్పందించడమే కాకుండా భవిష్యత్తులో వాటిల్లే సరఫరా సంక్షోభాల ప్రభావం కనిష్ఠస్థాయిలో ఉండేలా చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఆహార ధాన్యాల అధిక దిగుబడులకు అవసరమైన యూరియా, డీఏపీ తదితర ఎరువులు, రసాయనాలు చమురు అనుబంధ ఉత్పత్తులు. ఈ కారణంగానే సమస్త వర్ధమాన దేశాలు గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ యూరియా అవసరాలలో దాదాపు సగభాగాన్ని సౌదీ అరేబియా, ఖతర్, ఇరాన్‌లే తీర్చుతున్నాయి. ఈ మూడు దేశాలతో పాటు ఒమాన్ కూడ భారత రైతాంగ యూరియా అవసరాలను పూర్తిగా తీర్చుతోంది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ ఏటా లక్ష టన్నుల యూరియాను దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో ఉత్పత్తి, రవాణాకు అంతరాయం ఏర్పడడంతో ఎరువుల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తత్ఫలితంగా పలు దేశాలలో వ్యవసాయరంగం సంక్షోభంలో పడుతోంది. యూరియాను దిగుమతి చేసుకోవడంతో పాటు దేశీయంగా ఉత్పత్తి చేసుకుంటున్న దేశాలలో భారత్ అగ్రగామిగా ఉన్నది. ఆత్మనిర్భరతకు తార్కాణాలుగా సగర్వంగా చెప్పుకునే వాటిలో భారతీయ ఎరువుల కార్మాగారాలు ప్రధానమైనవి. మోదీ ప్రభుత్వం ఈ కర్మాగారాలకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి అధునికీకరించింది. ఈ ఎరువుల కర్మాగారాలు అన్నీ ఖతర్ నుంచి దిగుమతి చేసుకునే సహజ వాయువుతో పనిచేస్తాయి. ఇరాన్ యుద్ధం వల్ల ఖతర్ నుంచి సహజవాయువు సరఫరా నిలిచిపోవడంతో భారతీయ ఎరువుల రంగానికి తీవ్ర విఘాతమేర్పడింది. సౌదీ అరేబియా, ఇరాన్ నుంచి కూడా ఎరువుల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశంలో ఎరువుల కొరతను నివారించేందుకు మోదీ సర్కార్ సంకల్పించింది. ఈ సంకల్ప సాధనకై అల్జీరియా మొదలు ఇండోనేషియా దాకా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ప్రతి ఎరువుల ఉత్పాదక దేశం నుండి ఎరువులు, వాటి ముడి సరుకును కొనుగోలు చేస్తోంది. భారతీయ రాయబారులు రేయింబవళ్ళు ప్రత్యామ్నాయ కొనుగోళ్ళకు ప్రయత్నిస్తున్నారు. హార్మూజ్ జలసంధి దిగ్బంధంతో ఎరువులు లభించే అవకాశాలు సన్నగిల్లడంతో మరే దేశమూ చేయని విధంగా రెండింతలు ఎక్కువ ధరతో ఎరువులు కొనుగోలు చేసి ఈ ఖరీఫ్ సీజన్‌కు ముందు భారత రైతాంగాన్ని మోదీ ప్రభుత్వం ఆదుకున్నది. భారత్ చెల్లించిన అధిక ధరలకు పలు దేశాలు దిగ్భ్రాంతి చెందాయనడం సత్యదూరం కాదు. భారత ప్రభుత్వరంగ సంస్థలయిన క్రిబ్కో, ఇఫ్కోలు ఒమాన్‌లో ఆ దేశ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో ఎరువుల ఉత్పత్తి కర్మాగారాన్ని నడుపుతున్నాయి. ఒమాన్‌లో ఉత్పత్తి అయ్యే ఎరువులను భారత్‌లోని సహకార వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా విక్రయిస్తారు. ఒమాన్‌లో ఎరువుల కర్మాగారాన్ని 250 బిలియన్ డాలర్ల వ్యయంతో విస్తరించేందుకు భారత్ సంకల్పించింది. కల్లోల హార్మూజ్ జలసంధితో సంబంధం లేకుండా నేరుగా గుజరాత్ తీరానికి ఎరువులు చేరుకుంటాయి. 45 కిలోల యూరియా బస్తా ధర అంతర్జాతీయ విపణిలో రూ.4,500 కాగా కేంద్ర ప్రభుత్వం భారీ రాయితీతో రూ.270 కంటే తక్కువ ధరకు విక్రయిస్తూ భారత రైతాంగాన్ని ఆదుకుంటోంది. ఈ నిర్మాణాత్మక సహాయక చర్యల గురించి సామాన్య ప్రజానీకానికి సవివరంగా తెలియజేయడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. మస్జీదు మందిర్ గురించి ఉత్సాహంగా మాట్లాడే అధికార పక్షంవారు వ్యయప్రయాసలతో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచుతోన్న నిజమైన ఆత్మనిర్భర చర్యల గూర్చి మాట్లాడడానికి ఆనాసక్తి చూపడం విచిత్రంగా ఉన్నది. సకల వేళల్లోను జాతి ప్రయోజనాలు కాపాడుకునే దిశగా మోదీ సర్కార్ వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది.

# పాత కక్షలతో యువకుడి దారుణ హత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**దహెగాం, మే 23 : మే 23 పల్లె వెలుగు**

పాత కక్షలు, కుటుంబ కలహాలతో దహెగాం మండ లం మొట్లగూడ గ్రామంలో శనివారం ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఎస్సై రమేష్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వగాడే ఆనంద్‌రావు(26) అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు పాతకక్షలు మనసులో పెట్టుకు ని కర్రలు, బండలు, కత్తులతో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వరుసకు మేనమరదలు అయిన దుర్గం శిరీషను శిరీషా, శీవేషా అంటూ ఆనంద్‌రావు పాటపాడగా శిరీష ఇంటికి వెళ్లి వారి అమ్మ గిరిజకు చెప్పింది. ఆ మాటలు విన్న తల్లికూతుళ్లు ఆనంద్‌రావును ధూషిస్తూ అతనిపై దాడికి యత్నించారు. ఆనంద్‌రావు కత్తితో బెదిరిస్తూ వారిని వెంబడించారు. దీంతో దుర్గం శంకర్, దుర్గం దిలీప్, దుర్గం వినోద్, దుర్గం మనోజ్, దుర్గం గిరిజన, దుర్గం చిన్నక్క, దుర్గం శిరీష కత్తులు, కర్రలు, బండలతో దాడిచేయగా ఆనంద్‌రావు అక్కడికక్కడే మృతి చెందాడు. గతంలో వగాడే ఆనంద్‌రావు, దుర్గం శంకర్ కుటుంబాల మధ్య పాతకక్షలు ఉన్నాయి. దుర్గం శంకర్ ఇంటికి గతంలో ఆనంద్‌రావు విద్యుత్ షాక్‌ను ఏర్పాటు చేయగా గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. మృతుడి సోదరి భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏడుగురిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదుద్దీన్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై కుమారస్వామి సందర్శించి హత్యకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# 'మేధా' శిఖరాలపై భారత్




ఐటీ రంగంలో భారతీయ ప్రతిభ సాధిస్తోన్న పురోగతి అద్భుతమైనది. భారత్‌కు ఉన్న 'విశ్వగురు' అన్న ప్రఖ్యాతిని అది సార్థకం చేస్తోంది. ఆ సాంకేతికత అధునాతన వికాసంలో యువ భారతీయుల విజయాల ఆలంబనతో దేశ ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింపచేసేందుకు భారతీయ దౌత్యవేత్తలు అపూర్వ కృషి చేస్తున్నారు. నవ నవీన సాంకేతికత కృత్రిమ మేధ (ఏఐ) బహుముఖీన ప్రభావంపై ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన అయిదు రోజుల అంతర్జాతీయ సదస్సు ఆ కృషిలో భాగమే. అమెరికా, యూరోపియన్ దేశాలను ఎంతగా ఆకర్షించిందో, అరబ్ దేశాలను, లాటిన్ అమెరికాను, ఆఫ్రికా దేశాలనూ అంతగా ఆకర్షించిన విశిష్ట సదస్సు అది. కొన్ని కారణాలతో మనతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కెనడాతో పాటు, ఐటీ, ఏఐలలో చాలా ముందంజలో ఉన్న దేశాలు కూడా భారత్ ఆహ్వానాన్ని మన్నించి న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. అధునాతన సాంకేతికతల అభివృద్ధిలో భారత సామర్థ్యంపై ప్రపంచ దేశాలకు పరిపూర్ణ విశ్వాసం ఉన్నదనడానికి 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026' ఒక తిరుగులేని తార్కాణం. ఇటువంటి సదస్సులలో గల్ఫ్ దేశాల రాచకుటుంబీకులు పాల్గొనడం చాలా అరుదు. గల్ఫ్‌లో అత్యధిక డేటా సెంటర్లు నిర్వహిస్తూ, వాటి సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించడానికి ప్రయత్నిస్తోన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పక్షాన అబుదాబి యువరాజు షేక్ ఖాలీద్ ఈ న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నారు. సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ యూఏఈ యువరాజుకు స్వాగతం పలుకగా, ప్రధాని మోదీ ఆయన గౌరవార్థం విందు ఇచ్చారు. సౌదీ అరేబియా ఉన్నతాధికార వర్గాలు కూడా ఈ సదస్సులో పాల్గొన్నాయి. ఈ ఏఐ సదస్సును విజయవంతం చేసేందుకు భారత విదేశాంగ శాఖ అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారు. కొన్ని విషయాలకు సంబంధించి, ఆహ్వానితులు అడిగిన సమాచారం ఇవ్వడానికి నిజాయితీగా శ్రమించారు. ఆ సందర్భంలో తెలుగు రాష్ట్రాల అధికార వర్గాలను కూడా భారత దౌత్యవేత్తలు సంప్రదించిన విషయం కొందరికి మాత్రమే తెలుసు. అగ్ర రాజ్యాలు, యూరోపియన్ యూనియన్, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకులతో పాటు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ మొదలైన టెక్ దిగ్గజాలు పాల్గొన్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌తో భారత్ యశోచంద్రికలు మరింతగా విరాజిల్లాయి.

# పతనమవుతున్న డాలర్ వైభవం

**మే 23 పల్లె వెలుగు**




అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి అనూహ్య ఉపద్రవాలను కొనితెచ్చుకుంటున్నాడు. స్వదేశంలోను, విశాల ప్రపంచంలోను పరిహాసాల పాలవుతున్నాడు. ఆయన విధానాలు అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి.సైనిక సామర్థ్యాలకు తోడుగా దౌత్యనీతి, రాజకీయ విధానాలు యుద్ధ జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ పర్యవసానాలను కాకుండా అంతర్జాతీయ విపణిని దృష్టిలో పెట్టుకుని ట్రంప్ చేస్తున్న ప్రకటనలు న్యూయార్క్ షేర్ బజార్‌కు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి. భారీగా వాటిల్లుతున్న దీర్ఘకాలిక నష్టాన్ని నివారించలేకపోతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పెత్తనానికి సంకేతం డాలర్. ఈ కరెన్సీ ప్రాభవ ప్రాబల్యాలు చమురు క్రయవిక్రయాలపై ఆధారపడి ఉన్నాయనడం సత్యదూరం కాదు. 1973లో అరబ్బుఇజ్రాయెల్ యుద్ధం అనంతరం చమురు ధరలు మిన్నంటాయి. నాటి అమెరికా విదేశాంగ మంత్రి మరుసటి సంవత్సరం హెన్రీ కిసింజర్ చొరవతో 1974లో సౌదీ అరేబియా అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం అంతర్జాతీయంగా చమురు విక్రయాలన్నీ అమెరికన్ డాలర్లలో నిర్వహించాలి. అప్పటి నుంచీ ప్రపంచవ్యాప్త వాణిజ్య లావాదేవీలలో డాలర్ ప్రాముఖ్యం ప్రథమ ప్రాధాన్యం నుంచి ఏకైక అంతర్జాతీయ మారకంగా పరిణమించింది. చివరకు తెలుగునాట గ్రామీణ బ్యాంకుల నుంచి విదేశాలలో అంతర్జాతీయ బ్యాంకుల దాకా స్విఫ్ట్ కోడ్ విధానం, ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు సమస్తం అమెరికా కనుసైగల్లో జరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు సింహభాగం ఆక్రమించడం, అది అమెరికన్ కరెన్సీతో అనుసంధానమై ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అన్నీ కూడా న్యూయార్క్‌లోని అమెరికా కేంద్ర బ్యాంకు (ఫెడరల్ రిజర్వ్)లో తమ తమ దేశాల బంగారం నిల్వలను భద్రపరచుకున్నాయి. అంతర్జాతీయ లావాదేవీలలో సత్వర చెల్లింపులకు తోడుగా తమ కరెన్సీలో ఒడుదుడుకులు తలెత్తిన సందర్భాలలో ఈ బంగారం నిల్వలను ఆయా దేశాలు వాడుకుంటాయి.

# వారు పట్టించుకోరులే -తరలించేద్దాం

**మే 23 పల్లె వెలుగు**



భామిని మండలం దిమ్మిడిజోల గ్రామ సమీపంలోని వంశధార నదీతీరంలో ఉన్న వివాదాస్పద ఇసుక నిల్వలపై కొందరు కన్నేశారు. వాటి తరలింపునకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం రీచ్‌ల వద్ద రహదారి మరమ్మతులు చేపడుతున్నారు. దిమ్మిడిజోల వంశధార నదీతీరంలో వివాదాస్పద ఇసుక నిల్వలు ఇలా.. దిమ్మిడిజోల వద్ద వివాదాస్పద ఇసుక నిల్వల తరలింపునకు యత్నాలు.భామిని, మే23(ఆంధ్రజ్యోతి): భామిని మండలం దిమ్మిడిజోల గ్రామ సమీపంలోని వంశధార నదీతీరంలో ఉన్న వివాదాస్పద ఇసుక నిల్వలపై కొందరు కన్నేశారు. వాటి తరలింపునకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం రీచ్‌ల వద్ద రహదారి మరమ్మతులు చేపడుతున్నారు. మరోవైపు నేరడి సమీపంలోని నదీ తీరంలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టి భారీగా నిల్వ చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదీ పరిస్థితి.. - వాస్తవంగా వైసీపీ సర్కారు హయాంలో ఒడిశా అనుమతులతో దిమ్మిడిజోల సమీపంలోని వంశధార నదీ తీరం నుంచి పెద్దఎత్తున ఇసుకను తరలించేవారు. వంశధార నది ఆంధ్రావైపు ఉన్నప్పటికీ ఒడిశా సరిహద్దు అంటూ గతంలో వైసీపీకి చెందిన కొంతమంది నాయకులు అడ్డగోలుగా ఇసుక దందా సాగించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక విధానం తీసుకురావడంతో ఈ దందాకు బ్రేక్ పడింది. అయితే వైసీపీ నేతల అండదండలతో ఆ ప్రాంతంలో నిల్వ చేసిన ఇసుకను తరలించకుండా అడ్డుకోవాలని స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెండు రాష్ట్రా లకు చెందిన రెవెన్యూ అధికారులు సరిహద్దులను గుర్తించేందుకు సిద్ధమయ్యారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా యంత్రాంగం, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి అప్పటి పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్‌రెడ్డి సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పలు దఫాలు సర్వే చేపట్టి.. ఇసుక తరలింపును అడ్డుకున్నారు. కాగా సరిహద్దు వివాదం కొలిక్కి రాలేదు. దీంతో గత రెండేళ్లుగా దిమ్మిడిజోల సమీపంలోని వంశధారలో భారీగా ఉన్న ఇసుక నిల్వలు తరలించడానికి వీలు పడలేదు. అయితే తాజాగా కొందరు నాయకులు ఆ ఇసుక నిల్వల తరలింపునకు రెడీ అయ్యారు. తెరవెనుక అధికార, ప్రతిపక్ష నేతలు కలిసి సన్నాహాలు చేస్తు న్నారనే ఆరోపణలు న్నాయి. ఈ మేరకు రీచ్ వద్ద రహదారిని చదును చేసి నదీతీరంలోని ఇసుక నిల్వలను వేరేచోటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న ఒడిశా గజపతి జిల్లాకు చెందిన అధికారులు ఇటీవల వంశధార నదీతీర ప్రాంతంలో ఇసుక నిల్వలను పరిశీలించారు. వివాదాస్పద ఇసుక నిల్వలను తరలించేందుకు ఎవరు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో తాత్కాలికంగా తరలింపు నిలిచిపోయింది.ఇదిలా ఉండగా మండలంలో పలు ఇసుక ర్యాంప్‌లకు అనుమతులు వచ్చాయని అక్రమా ర్కులు ప్రచారం చేస్తున్నారు. స్థానికుల సహకారంతో ఆయా ర్యాంపులకు వెళ్లేందుకు రహదారులు మరమ్మతులు చేపడుతున్నారు. నేరడి, బిల్లుమడ మధ్యలో యంత్రాల ద్వారా కొండలను తలపించే విధంగా ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తున్నారు.

# నగర నిర్మాణంలో ప్రజల సహకారం అవసరం



**కర్నూలు న్యూసిటీ, మే 23**

కర్నూలు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అవసరమని కలెక్టర్, నగర పాలక ప్రత్యేక అధికారి సిరి అన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో పాల్గొన్న కలెక్టర్ 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభోత్సవంలో కలెక్టర్ సిరి.కర్నూలు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అవసరమని కలెక్టర్, నగర పాలక ప్రత్యేక అధికారి సిరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని శనివారం నగరంలోని వినాయక ఘాట్ వద్ద నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి కేసీ కెనాల్‌లో, అలాగే ఒడ్డున స్వచ్ఛత పనులు చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని 52 వార్డులలో సోర్స్ సెగ్రిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్లాస్టిక్, ఈ-వేస్ట్, సీఅండ్‌డీ వ్యర్థాలు వంటి చెత్తను ప్రత్యేకంగా సేకరించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీశ్‌కుమార్‌రెడ్డి, డీఎస్‌డీవో భూపతిరాజు, నగర పాలక కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎస్‌ఈ రమణమూర్తి, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వైవీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు బీసీ రిజర్వేషన్ల శాతం

**కర్నూలు ఎడ్యుకేషన్, మే 23 పల్లె వెలుగు**

రాజ్యాంగ నిబంధనలు, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం బీసీల రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తుందని ఆ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా పేర్కొన్నారు. వినతులు స్వీకరిస్తున్న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల నిర్ణయానికి కృషి చేస్తున్నాం. రాజ్యాంగ నిబంధనలు, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం బీసీల రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తుందని ఆ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో గ్రామీణ పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై వివిధ బీసీ కుల సంఘాలు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుంచి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు కేటాయించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడం కోసం జిల్లాల పర్యటన చేపట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న జనాభా గణాంకాలు, గత ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం, ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు నిర్ణయించే ప్రక్రియలో ఖచ్చితమైన జనాభా అంచనా అత్యంత కీలకమని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. బీసీల జనాభా అంచనాకు రెండు ప్రధాన అంశాలను పరిశీలిస్తుందన్నారు. ఒకటి బీసీల సామాజిక వెనుకబాటు, రెండోది వారి జనాభా శాతం అని వివరించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వంటి ఎన్నికల యూనిట్‌లో ఎంత శాతం స్థానాలు బీసీలకు రిజర్వు చేయాలనే విషయంపై కమిషన్ సిఫారసు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియలో ప్రస్తుతం జరుగుతున్న సర్వేల నాణ్యత ఖచ్చితత్వం అత్యంత కీలకమన్నారు. కులగణనతో పాటు ప్రస్తుతం



జరుగుతున్న యూనిఫైడ్ ప్యామిలీ సర్వే ఆధారంగా వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. కలెక్టర్ డా.ఏ. సిరి మాట్లాడుతూ 1987 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్ రంజన్ మిశ్రా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ క్యాడర్లలో వివిధ కీలక శాఖలలో విశిష్ట సేవలు అందించారని వివరించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ హౌసింగ్, ఇరిగేషన్ వంటి ప్రధాన విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో కూడా ఆయన విశేష పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. బీసీ వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై కమిటీకి సమగ్ర వివరాలు అందజేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కుల సంఘాలు, సామాజిక సంస్థలు ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వినతులను స్వీకరించారు. ఈ సమావేశంలో కమిషన్ సెక్రటరీ రాజు, డీఆర్వో సీ.వెంకటనారా యణమ్మ, జడ్పీ సీఈవో రమణారెడ్డి, సీసీవో భారతి, మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఎస్‌ఎస్‌ఏ ఏపీసీ లోక్‌రాజ్, వివిధ బీసీ కుల కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.

# కర్ణాటక నుంచి రాజ్యసభ రేసులో ఖర్గే, దేవెగౌడ

**మే 23 పల్లె వెలుగు**

కర్ణాటకతో సహా 10 రాష్ట్రాల నుంచి ఖాళీగా ఉన్న 24 రాజ్యసభ స్థానాలకు జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నట్టు ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో రాజకీయ వేడి ఊపందుకుంటోంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, జేడీ(ఎస్) సుప్రీం హెచ్‌డీ దేవెగౌడను రెండోసారి రాజ్యసభకు పంపే అవకాశాలపై ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. బెంగళూరు: కర్ణాటకతో సహా 10 రాష్ట్రాల నుంచి ఖాళీగా ఉన్న 24 రాజ్యసభ స్థానాలకు జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నట్టు ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో రాజకీయ వేడి ఊపందుకుంటోంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, జేడీ(ఎస్) సుప్రీం హెచ్‌డీ దేవెగౌడను కర్ణాటక నుంచి రెండోసారి రాజ్యసభకు పంపే అవకాశాలపై ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి.బీజేపీ రాజ్యసభ సభ్యులైన ఈరన్న బి కడాడి, కె.నారాయణతో పాటు మల్లికార్జున్ ఖర్గే, దేవెగౌడల రాజ్యసభ పదవీకాలం జూన్ 25వ తేదీతో ముగియనుంది. కర్ణాటకలో బలాబలాల పరంగా చూస్తే కాంగ్రెస్‌కు కర్ణాటక నుంచి 3 సీట్లు గెలుచుకునే బలం ఉంది. ఎన్డీయే ఒక సీటు గెలుచుకోగలదు. కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగనుందంటూ కొద్దికాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో మల్లికార్జున్ ఖర్గే రీ-నామినేషన్ వ్యవహారం తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్డీయే పరంగా చూస్తే జేడీ(ఎస్)తో పొత్తు పదిలం చేసుకోవాలంటే బీజేపీ తమకున్న ఏకైక సీటును దేవెగౌడకు వదులుకోవాల్సి ఉంటుంది. అయితే బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ మాజీ సీఎం డీవీ సదానంద గౌడ పేరును బుధవారంనాడు ప్రతిపాదించింది. దీనిపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాధా మోహన్ అగర్వాల్ మాట్లాడుతూ, రాష్ట్ర విభాగం ఒక పేరును ప్రతిపాదించిందని, అయితే కూటమి నిర్ణయాలనేవి కేంద్ర నాయకత్వమే తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. పరిశీలనలో సుప్రియ, షర్మిల పేర్లు కొద్దికాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో మల్లికార్జున్ ఖర్గే రీ-నామినేషన్ వ్యవహారం తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.



ఎన్డీయే పరంగా చూస్తే జేడీ(ఎస్)తో పొత్తు పదిలం చేసుకోవాలంటే బీజేపీ తమకున్న ఏకైక సీటును దేవెగౌడకు వదులుకోవాల్సి ఉంటుంది. అయితే బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ మాజీ సీఎం డీవీ సదానంద గౌడ మరోవైపు కాంగ్రెస్ సైతం పలువురు పేర్లను పరిశీలనలోకి తీసుకోనున్నట్టు తెలుస్తోంది. వీరిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు సుప్రియ శ్రీనతే, పవన్ ఖేరా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వై.ఎస్.షర్మిల, ఏఐసీసీ కార్యదర్శి బీవీ శ్రీనివాస్‌లు ఉన్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్ కుల సమీకరణలను దృష్టిలో ఉంచుకుని లింగాయత్, ఓబీసీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరే అవకాశం ఉంది. లింగాయత్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటే కేపీసీసీ ప్రధాన కార్యదర్శి బసవరాజు ఏపీని ప్రధాన పోటీదారుగా చెప్పుకోవచ్చు. ఇతర ఆశావహుల్లో ఎంఎల్‌సీ బీకే హరిప్రసాద్ (ఓబీసీ), మైసూరు డీసీసీ అధ్యక్షుడు విజయ్ (ఓబీసీ), రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు పుష్ప అమరనాథ్ (దళిత్), మాజీ ఎమ్మెల్యే అంజలి నింబాల్కర్ (ఓబీసీ), ఏఐసీసీ సెక్రటరీ (కేరళ, లక్షద్వీప్) మన్సూర్ అలి ఉన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**శిరివెళ్ల, మే 23 మే 23 పల్లె వెలుగు**

దోమల నివారణతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర ప్రాణాంతక వ్యాధులు దూరమవుతాయని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు సూచించారు. అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి. దోమల నివారణతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర ప్రాణాంతక వ్యాధులు దూరమవుతాయని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు సూచించారు. శిరివెళ్లలో నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వల వల్ల దోమల లార్వా ఎదుగుదల, ప్రభుత్వ వైద్యశాలల్లో అందించే వైద్య సేవల గురించి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యుడు ముఖేష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్‌వో రామ్మోహన్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను దోచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



**నెన్నెల, మే 23 మే 23 పల్లె వెలుగు**

ధాన్యం కొనుగోళ్లలో అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని బీజేపీ జిల్లా తొధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ఆరోపించారు. తరుగు పేరిట ఒక్కో ధాన్యం లారీపై రూ. 40 వేల నుంచి రూ. 50 వేల వరకు దోచుకొని పంచుకుంటున్నారని పేర్కొన్నారు. జోగాపూర్ సెంటర్లో ధాన్యం కుప్పలు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు.-బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ధాన్యం కొనుగోళ్లలో అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని బీజేపీ జిల్లా తొధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ఆరోపించారు. తరుగు పేరిట ఒక్కో ధాన్యం లారీపై రూ. 40 వేల నుంచి రూ. 50 వేల వరకు దోచుకొని పంచుకుంటున్నారని పేర్కొన్నారు. మండల పార్టీ నాయకులతో కలిసి జోగాపూర్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రైతుతో మాట్లాడి వారి సాదకబాదకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లలో రాశులు పోసుకొని కొనేవారి కోసం నెలల తరబడి ఎదురు చూస్తూ రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు. సెంటర్లలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. కాంటాలో జాప్యం, గన్ని సంచులు, లారీల కొరతతో ధాన్యం సేకరణ మందకోడిగా సాగుతుందన్నారు. కిందామీదాపడి మిల్లుకు చేరితే అక్కడ ఎంత కటింగ్ పెడతారో తెలియకుండా ఉందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏసీ గదులు వదిలి వరికళ్లాలకు వస్తే రైతుల కష్టం ఏంటో తెలుస్తుందన్నారు. మండల పార్టీ నాయకులతో కలిసి జోగాపూర్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రైతుతో మాట్లాడి వారి సాదకబాదకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లలో రాశులు పోసుకొని కొనేవారి కోసం నెలల తరబడి ఎదురు చూస్తూ రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు. సెంటర్లలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. కాంటాలో జాప్యం, గన్ని సంచులు, లారీల కొరతతో ధాన్యం సేకరణ మందకోడిగా సాగుతుందన్నారు. కిందామీదాపడి మిల్లుకు చేరితే అక్కడ ఎంత కటింగ్ మండల పార్టీ నాయకులతో కలిసి జోగాపూర్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రైతుతో మాట్లాడి వారి సాదకబాదకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లలో రాశులు పోసుకొని కొనేవారి కోసం నెలల తరబడి ఎదురు చూస్తూ రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు. సెంటర్లలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. కాంటాలో జాప్యం, గన్ని సంచులు, లారీల కొరతతో ధాన్యం సేకరణ మందకోడిగా సాగుతుందన్నారు. కిందామీదాపడి మిల్లుకు చేరితే అక్కడ ఎంత కటింగ్ పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com